REGD. NO. A 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 9-9-60

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 37

## ఫిరోజ్ గాంధీ మృతి

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిర భర్త, ప్రధాని శ్రీ నెహ్రూ అల్లుడు, దేశంలోని అవినీతి వర్గాలకు సింహస్వప్నమైన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫిరోజ్‌గాంధి, హృద్రోగంతో, 8 తేది ఉదయం 7-45 గంటలకు, ఢిల్లీలో అకాల హఠాన్మరణం పాలయ్యారు. వీరి వయస్సు 48 సంవత్సరాలు. వీరు పార్శీ జాతి వారైనా, హిందూ సాంప్రదాయం ప్రకారం 8 తేది సాయంకాలం అంత్యక్రియలు జరిగినవి.

వీరికి శ్రీమతి ఇందిరతో 1942 లో వివాహం జరిగింది. రాజీవ్ (15), సంజీవ్ (12) లు వీరి యిరువురు కుమారులు. భర్తను కోల్పోయిన యిందిరమ్మకు మా సానుభూతి.

### ★★★★ సంజీవయ్యా మంత్రివర్గ భవిష్యత్తును సంజీవయ్యకే వదలి ఏకత్వాన్ని కాపాడడమో లేక ★★★★ ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల పేర్లను తామేసూచించి ఐక్యతను పెంపొందించడమో

# ★ ఆంధ్రలో కాంగ్రెస్ సంక్షోభ నివారణకు ★ హైకమాండుకు మిగిలినవి రెండే మార్గాలు!

ఆంధ్రరాజకీయాలు యిటీవలి సంవత్సరాలలో యింత అధ్వాన్నస్థితికి దిగజారలేదు. శ్రీకాకుళం - రంగాగార్ల హయాంలో మంత్రివర్గంలో వున్నవారికి - బయటవారికి మధ్య హోరాహోరీగా పోరాటాలు జరిగాయి. ఇప్పటివలె మంత్రివర్గమే రెండుగా చీలిపోయి, సంక్షోభానికి గురికాలేదు. శ్రీ గోపాలరెడ్డిగారి ముఖ్యమంత్రిత్వంలో శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభించిన యీ చెడు సాంప్రదాయం, యీనాడు విచ్చలవిడిగా కొనసాగుతున్నది. దీనివరికట్టుటకు వెంటనే మార్గం అన్వేషించకపోతే, ఆంధ్రలో పరిపాలన దెబ్బతినిపోయే విపత్కర స్థితి యేర్పడుతుంది.

*

ముఖ్యమంత్రి సంజీవయ్యా ఢిల్లీకిపోయి, ...గురికోలాలు మకాం చేసి, ప్రధాని ...దలు - జగజీవన్‌రాం వరకు కాంగ్రెస్ నాయకులందరినీ కలుసుకొని, ఆంధ్ర ...ధాని చేరారు. తాను వారిని ఏమికోరింది సంజీవయ్యాగారు వెల్లడించలేదుగాని, 'తన' ఆర్థికమంత్రియైన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక వర్గానికి నాయకత్వం వహించుటను నిరసించడాన్నిబట్టి, వారు తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మంత్రిత్రయాన్ని (బ్రహ్మానందరెడ్డి-పి.వి.జి. రాజా-కొండా లక్ష్మణ్) తొలగించుటకు అనుమతించ వలసింగా కోరి వుండవచ్చునని వూహించబడుతున్నది. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి వ్యవహారంలో ముఖ్యమంత్రి వ్యక్తిబాధ్యతమీద తొలగించుటకు సమ్మతించిన హైకమాండు; రాష్ట్ర కాంగ్రెస్‌లో సంజీవయ్యా వర్గానికి బలంలేదని రుజువై, శాసనసభ పార్టీలోగూడా వీరిబలం అనుమానాస్పదమనే నేటి వాతావరణంలో గూడా అనుమతిస్తుందా?

*

సంజీవయ్యాగారి ఢిల్లీ ప్రయాణాన్నలిట్లా వుండగా, రాష్ట్రంలో బహిరంగ ప్రకటనలు, వాదప్రతివాదాలు, ప్రచారాలు, బలనిరూపణకు కలుపుచేయుటతో సంచారాలు - మంత్రులు కరవాళిగా కాన్యతలు గుంగలో ప్రోక్కి, యీ కార్యక్రమంలో నిమగ్నులై వున్నారు.

సత్యనారాయణరాజు వుత్సాహాలు తీవ్రంగానే వున్నాయి. కడకు తాను నాయకత్వానికి పోటీచేయకపోవడం బుద్ధితక్కువని; వి. బి. రాజు, జె. వి. నరసింగరావు గారిలను కార్యవర్గంలో చేర్పకోమని శ్రీ నరోత్తమరెడ్డికి సలహాయివ్వడం తెలివితక్కువని ప్రకటించారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు బలమైన ముఖ్యమంత్రి రాష్ట్రానికవసరమని చెలవిచ్చారు. అంటే సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వుండతగరని వారి ప్రకటనభావం. వీరి ప్రకటనను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చెన్నమరాజా వెంకట్రావుఖండిస్తూ, సుబ్బారెడ్డిగారిని మంత్రివర్గంనుండి బయటకుపంపుటలోనే సంజీవయ్య బలమైన ముఖ్యమంత్రిగా రుజువైందిగదా అంటారు. (మనలోమాట:- సుబ్బారెడ్డిగారి వ్యవహారంలోనే శ్రీ సంజీవయ్యా స్వతంత్రుడుకాదని ప్రజలు భావించినవిషయం, వెంకట్రావుగారు గమనించినట్లు లేదు.)



నాయకత్వానికి ఇరువర్గాలకు యిష్టుడైన, అల్లూరివర్గీయుడు శ్రీ సంజీవయ్య

రాజుల పెద్ద విజయనగరం రాజాగారు (రాజులలో వీరికి మంచి పలుకుబడి వున్నదనేదే మా భావంగాని, వారికి కులతత్వాన్ని ఆపాదించడంగాదు) విజయనగరంనుండే ఒక ప్రకటనచేస్తూ, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు, శాసనసభ్యులు తమవర్గానే - యూనిటీ

— 12 వ పేజీలో

# నాయకుడుగా సంజీవయ్యను తొలగించరనే విశ్వాసమే అల్లూరివర్గానికున్న ఆధారం!

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ క్లిష్టత దినదినం తీవ్రరూపం దాల్చుతున్నది. చివరికి శాంతపరిస్థితినికూడా విస్మరించేటంతగా ఈ వాతావరణం ఏర్పడింది. ప్రదేశ కాంగ్రెసు (గ్రామమండల సంఘంనుండి ప్రదేశ కార్యవర్గం వరకు రెండుగా చీలిపోయింది. ఇది యింత

### హైదరాబాదులేఖ

మా విలేఖరి

వరకే ఆగుతే ప్రజలు అంతగా కష్టించుకో నవసరం వుండకపోను. పార్టీబద్ధమైన ప్రజాస్వామ్యంలో ఇలాంటివి తప్పనిసరి అని సరిపెట్టుకుందుము. కాని దీని పరిణామం మంత్రివర్గంపైనా, ప్రభుత్వ యంత్రాంగంపైనా పడిందని అడుగడుగునా విదితమవుతున్నది. సెక్రెటరియేటు వివిధ శాఖాధికారుల కార్యాలయాల స్థాయివరకు ప్రభుత్వంలోకూడా రెండు చీలికలు కలిగాయని చెప్పాలి. ఆగస్టు 28 నాటి ప్రదేశ్ కాంగ్రెసు సమావేశానికి పూర్వం జరిగిన కాంగ్రెసు ముఠాల ప్రచారంలో కొందరు ప్రభుత్వ కార్యదర్శులు

కూడా పాల్గొన్నారనడానికి తగిన ఆధారాలు లేకపోలేదు. ఈ ప్రచారంలో కులాలు వహించినపాత్ర అత్యంత ప్రధానమైనది. ఈ

— 13.వ పేజీలో

గ్రామ్సు : నిర్మల ఫోన్ : 280

## క్రొత్తపద్ధతి - ప్రవేశము!

నిర్మల వక్కపొడి చిన్నపొట్లాలు

పలువురు మిత్రులు, అభిమానుల కోరికపై 1-10-60 తేది నుండి అమ్మకం ప్రవేశపెట్టుచున్నాము

**1 పొట్లం : 2 న. పై.**

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు నెల్లూరు

# జమీన్‌రైతు

శ్రీ కార్తీక, భాద్రపద బహుళ పంచమి
9-9-1960 - శుక్రవారం


## అస్సాం కల్లోలం

ప్రాంతీయతత్వం, భాషాదురభిమానం, దేశానికి ఎంత ప్రమాదకరమైనవో, అస్సాం సంఘటనలు రుజువుచేశాయి.

అస్సామ్ కల్లోలంగురించి, కేంద్ర వ్యవహారాలమాత్యులు, వివిధ రాజకీయపక్షాలకు చెందిన పార్లమెంటుసభ్యుల రాయబార సంఘం విచారణజేసి, నివేదిక సమర్పించారు. అటుతర్వాత పార్లమెంటులో అస్సాం కల్లోలంగురించి సుదీర్ఘమైన, ఆవేశపూరితమైన చర్చలు జరిగాయి. బెంగాలు, అస్సాంలకు చెందిన పార్లమెంటుసభ్యులు పరస్పరం దూషించుకున్నారు. న్యాయవిచారణ జరిపించాలనీ, కేంద్రప్రభుత్వాన్ని తొలగించాలనీ, బెంగాలీల పునరావాసబాధ్యతను కేంద్రమే స్వీకరించాలని సూచనలు చేశారు.

ఈ విషయంతో ప్రభుత్వంకూడ ప్రజాభిప్రాయానికి లొంగక తప్పలేదు. ఈకల్లోలాలకు కారకులైన వారిని శిక్షించేందుకు అవసరమైన విచారణను వెంటనే జరిపించటకూ, అసలు అస్సాం కల్లోలాలకు దారితీసిన పరిస్థితులను, తగిన సమయములో విచారణ సాగించుటకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. పార్లమెంటు సభ్యుల రాయబారసంఘం కోరినట్లు,గోస్వేశ్వర్ సంఘటనలపై న్యాయవిచారణ జరిపించుటకు అస్సాం ప్రభుత్వంగూడ నిర్ణయించడం హర్షించతగినవిషయం.

అస్సాం కల్లోలాలలో ప్రదర్శితమైన జాత్యం అప్రాంతానికే పరిమితమై వుంటుందనీ, తక్కిన ప్రాంతాలకు వ్యాపించదనీ అనుకోవానికి వీల్లేదు. అస్సాం సంఘటనలవల్ల మనం ఎంతో గుణపాఠం నేర్చుకోవలసి వుంది. భాష, కుల, మత రాజకీయాలను తమ స్వార్థానికై రెచ్చగొడితే కలిగేనష్టం కష్టం మన రాజకీయ నాయకులు గ్రహించవలసివుంది. అస్సాంలో సంభవించిన అమానుష చర్యలపై సమగ్రవిచారణజరిగి అత్యాచారాలకు బాధ్యులైనవారిని (రాజకీయనాయకులతోసహా) కఠిన శిక్షకు గురిచేయకపోతే,యీజాడ్యంయితరప్రాంతాలకు గూడ వ్యాపించే ప్రమాదముంది. అస్సాం సంఘటనలవంటివి మరొకపారి, అస్సామ్‌లోగాని, మనదేశంలో ఎచ్చటగాని, జరగకుండా చూడవలసిన అవసరం ఎంతైనావుంది. అందుకు ఎంతో కృషి జరగవలసివుంది.

మన అలోచనావిధానమే మారవలసివుంది. ప్రాంతీయతత్వము, భాషాదురభిమానము, కులతత్వాలు, మన రాజకీయ జీవితంలో ప్రధానభూమిక వహిస్తున్నవి. కాంగ్రెసు కాము, ఏయితర రాజకీయపార్టీ, యీ జాడ్యాలకు అతీతంగా లేమనుటకు మద్రాస్, పంజాబు, అస్సాంలో జరిగిన సంఘటనలే ప్రబల నిదర్శనం. వివిధ భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు, దేశసమైక్యతకు ప్రతిబంధకమై, యితరుల ధన మాన ప్రాణాలకు హానికరంగా పరిణమించినప్పుడు, భాషారాష్ట్రాలు అయా ప్రాంతాల ప్రికాశానికి బోధచకరం కాగలవని అంచి సమర్థించినవారు, తమతా వ్యాఖ్యలు పరిణామాలు విచారకరములనీ వుంటుంది. అందువల్ల ఒకేదేశం, ఒకేదేశం అనే ఒక మహోదాత్తం ప్రాకుభం కావ అనివుంది; క్రొత్త జాతీయదృక్పథం దిద్దుకోవలసివుంది. దీనికి ప్రతిఒక్కరూ కంకణధారులు కావాలి. దేశ స్వాతంత్ర్యాన్ని నిరర్థకంచేసే యిలాంటి సంకుచితత్వాన్ని దేశంనుండి బయలుకు తరమాలి!

---

# వార్తలు-వ్యాఖ్యలు

## కమ్యూనిస్టుల సందిగ్ధావస్థ

భారత కమ్యూనిస్టుపార్టీకి మళ్లీ అగ్నిపరీక్ష ఎదురుకున్నది. కమ్యూనిస్టులు సందిగ్ధావస్థలో పడ్డారు. కమ్యూనిస్టు శిబిరంలో, "యుద్ధం అనివార్యమూ, శీఘ్రాంతియుద్ధ సమాజీవనమూ" అనే సిద్ధాంతంమీద యింటీవల రష్యా నైజాలమధ్య ఏర్పడిన విభేదాలు మన కమ్యూనిస్టుపార్టీమీదగూడ ప్రభావం చూపాయి. ఈ విభేదాలు, భారత కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులలో అంతర్మథనాన్ని రేపుతున్న విభేదాలను మరింత తీవ్రంచేసినవి. ఈవారం ఢిల్లీలో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గ సమావేశంలో యీ సిద్ధాంత విభేదాలు చర్చకువచ్చాయి. ఆదృష్ట్యా యీ సమావేశానికి అత్యంత ప్రాధాన్యంవుంది. ఈ సమస్యను కార్యవర్గం పరిష్కరించగల అవకాశాలు చాల కొద్దిగానే వున్నాయి. వచ్చే సంవత్సరం జనవరిలో సమావేశమయ్యే పార్టీ జాతీయ మహాసభ ఈ సిద్ధాంత సంఘర్షణకు ఒక పరిష్కారమార్గం కనుగొనవచ్చు. మాస్కో నాయకత్వం అనుసరించవలెనా లేదా చైనాను అనుసరించవలెనా అనేది భారత కమ్యూనిస్టులు తేల్చుకోక తప్పదు. భారత కమ్యూనిస్టు నాయకులలో, రణదివే, ఐపవ పున్నయ్య, సుందరయ్య, జ్యోతిబాసు, హరికృష్ణకోనార్ (బెంగాలు), హరికిషన్‌సింగ్ సూర్జిత్‌లు చైనా దృక్పథీయులుగా వుంటున్నారు. డాంగే, అజయఘోష్ ప్రభృతులు మాస్కో అనుయాయులుగా వున్నారు. అపలీ ఆదర్శాలమీద ఏ విధమైన ప్రత్యక్ష అభిప్రాయ ప్రకటన చేయకుండా, తటస్థ విధానాన్ని అవలంబించాలనే మతవాదన కూడవుంది. నంబూద్రిపాద్, జ్యోతిబసు ప్రభృతులు యీదృక్పథానికి చెందినవారైవున్నారు. ఈ సిద్ధాంత ఘర్షణనుండి కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు బయటపడడం అంతసులభం కాదు. మన కమ్యూనిస్టు నాయకులకు స్వంతి మెదడు, ఆలోచనలు లేవుగనక కమ్యూనిస్టు పార్టీకి మొదట్నుంచి యీ భావదాస్యం అనివార్యమైంది. లేకుంటే వారు ఒక దేశీయ వ్యవస్థను రూపొందించుకొని, దేశంలో ఒక బ్రహ్మాండమైన రాజకీయశక్తిగా తయారై వుండేవారు. కనుకనే అసలీ కమ్యూనిస్టులకు ఉగ్గుపాలతో పట్టింది కాబట్టి యీ కుమ్మలాట బయటపడలేదుకాని, లేకపోతే మన కాంగ్రెసు నాయకులవలె వారూ వీధిన పడివుండేవారు.

## కాశ్మీరు సమస్య

ఇండియా – పాకిస్తానులమధ్య చాలకాలంగా వుంటున్న కాశ్మీరుసమస్యకు శాంతియుతంగా దుట్టుకోలకు ఖరిప్కారమై యీనెల 19 లేదా భారత ప్రధాని, పాకిస్తాన్ అధ్యక్షుడు కరాచీలో ఒప్పందం కేసుకోబోతుందడం పంతొమ్మిందవ దగినవిషయం. భారతప్రధాని శ్రీ నెహ్రూ మహోదాత్తంవల్లనే యీసమస్య పరిష్కారమైందని పాకిస్తాన్ అధ్యక్షుడు, తన రేడియో ప్రసంగంలో చెప్పినవిషయం అవధరించాలనిజం. ఈలాంటి మహోదాత్తమే పాకిస్తాన్‌కు ఆదినుంచివుంటే, ఇండియా – పాకిస్తాన్‌లమధ్యగల అనేక వివాదాంశాలు యీపాటికి పరిష్కారమైవుండేవి. కాని అదే రేడియోప్రసంగంలో, ఆయూబ్‌ఖాన్ కాశ్మీరుసమస్యను పక్కకుపెట్టడం అపందర్భంగావుంది. అంతకు ముందు మూడువారాలక్రితం కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ అధ్యక్షుడు ప్రస్తావించివున్నాడుకూడా. కాశ్మీరుసమస్య విషయంలో పాకిస్తాన్ వైఖరిమట్ల హానభూతిరూపాలని ఆయూబ్‌ఖాన్ కోరడంలో ఏదోఒకటి ఎత్తుపున్నట్లున్నది. కాల్వనీటిసమస్యకూ, కాశ్మీరు సమస్యకూ పొట్టిసంబంధంలేదు. వీటిని ఒకదానితోఒకటి ఆయూబ్‌ఖాన్ ముడిపెట్టడం విచారకరం. నెహ్రూకి కరాచీ వెళ్ళినప్పుడు యీసమస్య చర్చకురాలేదని అభిజ్ఞవర్గాలవారంటున్నారు. పాకిస్తాన్ మొదట్నుండీ కోరుతున్న జనవాక్యసేకరణకోర్కెను వదలుకొని, శాశ్వతంగా యివరిస్వాధీనంలోవున్న కాశ్మీరుప్రాంతాన్ని వారు వుంచుకోవటానికి పాకిస్తాన్ అధ్యక్షుడు అంగీకరించవచ్చునని భావిస్తున్నారు. ఇది చాలశ్రమాపకరమైన ప్రతిపాదన. ఇదీమూలాన్ని ఇండియా-పాకిస్తాన్ పరిష్కారమార్గాలలో తిరుగుట్లగూడా అనుసరించవని పాకిస్తానీవారుకూడా కోరవచ్చుగాబట్టి ఈ పరిష్కారమార్గం ఇండియాకు ఎట్టదాయకం, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా భారతదేశంలో చేరిపోయిన కాశ్మీరులో కొంతభాగాన్ని దురాక్రమణజరిపి ఆక్రమించుకొనివున్నప్పుడు, యెవరి స్వాధీనంలోవున్న కాశ్మీరు భాగాన్ని వారు వుంచుకోవడమనే ప్రశ్న వుదయించదు. భారతప్రభుత్వం తమ కాశ్మీరువిధానాన్ని మార్చుకోబోయేదిలేదు.

## నాగవిద్రోహులు

నాగవిద్రోహులను మన పోలీసుశాఖ అంతచేతకాకపోయిందన్న విషయం, యిటీవల అస్సాం రాష్ట్రంలోని గోహేమూకు తూర్పున మన సైన్యానికి సంబంధించిన ఒక గ్రనేడ్ బళం మీద బాంబులుపట్టి వెళ్లడికేసింది. ఈ విషయంగూర్చి పరిశోధనచేసి యీ సంఘటనకు నిజకారకులను అంగీకరించినట్లు ప్రకటించవలసిందిపోయి, ఆ సంఘటనకు నాగవిద్రోహులు కారణమని ప్రకటించడం ఆశ్చర్యకరం. నాగవిద్రోహులు మన సైనికాధికారులను చంపడానికి మందుగుండు పాతిపెట్టారని, ఆ మందుగుండు ఎక్కడుందో చెప్పమని నాగవిద్రోహులను ప్రశ్నించినట్లు, వారు చెప్పకపోవడంవల్ల వారిని కాల్చివేసినట్లు




# రష్యాపాలకవర్గ నిఘంటువులో చైనాప్రముఖులు వితండవాదులు

## చైనా పాలకవర్గపు నిఘంటువులో రష్యా నేతలు అవకాశవాదులు

ఐక్యరాజ్య సమితి సమావేశానికి కామ్రేడ్ నికటా క్రుష్చేవ్, మిస్టర్ డ్వయిట్ ఐసెన్‌హోవర్ ఉభయులు హాజరుకాబోతున్నారు. సమితి ప్రాంగణం పావనమై పోతుంది!

సమితి అనే సంస్థకు ప్రాముఖ్యం, ప్రత్యేకతలున్నవని భావించి, దానిని బలహరచే వుద్దేశ్యంతోనే వచ్చిపోతున్నారా లేక క్రొత్త స్వతంత్ర రాజ్యాలన్నీ సమితిలో కలిసి దాని సభ్యత్వాన్ని రమారమి నూటికి పెంచినందున ఇంత పెద్ద వేదిక మీద స్వయంగా తమ తమ ప్రచారాలను చేసుకో డానికే ఈ పెద్దలు సమితికి వెంచేస్తున్నారా?

పెద్దల 'పెద్దరికం' ఏనాడో ఏట్లో కలిసింది. వారి ఆర్భాటం, అఘాయిత్యం, కల్మషం, ధర్మపన్నాలు అన్నీ అందరికీ తెలిసిపోయినవి. వారి ఉపన్యాసాల ధాటికి మగ్ధులై ఇతరులు మెచ్చేకాలం పోయింది. లోకానికి శరణాగతి ఏదైనావుంటే సమితి సభ్యులలోని కొందరు ప్రాజ్ఞుల కృషివల్లనే అది సాధ్యమేమోకాని ఇతరత్రా కాదని తేలింది.

అందువలన ఈ పెద్దలిద్దరు లోకానికి కొంత వెరిచి, దూకుడుమార్గాన్ని త్యజించి, నిర్మాణాత్మకమైన పంథాను అవలంబించడమో లేక మిగిలిన చిన్నలే లోకానికి పెద్దరికం వహించే మార్గాన్వేషణ ఆరంభించాలో త్వరలో గమనించవలసి యున్నది.

◆ ◆ ◆

కాంగో, క్యూబా కాష్ఠాలు ఇంకాలా చల్లారవు. కంచెయే చేనుమేస్తుంటే ఇక ఆ చేను ఫలం పాటు అయ్యేమార్గం? ఈ రంగాలలో కలహాన్నీ, వైషమ్యాన్నీ పెంచవలెనని పెద్దలాశిస్తూవుంటే, శాంతి సమకూడడం దుర్లభం.

ఈ పెద్దల ఆటలను కట్టించి సవ్యమైన, స్వతంత్రమార్గాన్ని ఆసియా ఆఫ్రికా జాతుల శక్తికి అవసరమిప్పుడు కలిగింది. సమితిలో నుంచి అది ఉద్భవిస్తుందేమో చూడవలసియున్నది.

◆ ◆ ◆

బెల్కా, స్ట్రెల్కా అనే 'పెరసారీమణులు' 17 పర్యాయములు పృథివిని చుట్టి, తమ వాహనంలోనుంచి భద్రంగా మళ్ళీ భూమిమీదకు వచ్చేసరికి, సైన్సువల్ల సాధ్యమైన ఈ అఖండ విజయానికి విజ్ఞానులంతా పరమానందభరితులైనారు. దీనిని సాధించిన రష్యా శాస్త్రజ్ఞలను అమెరికా శాస్త్రజ్ఞనికలోకం అమితంగా ప్రశంసించి, వారికి జోహారులర్పించింది. అంతకు ముందురోజులో, ఇదేమార్గాన అమెరికా విజ్ఞానులు ఒక విజయాన్ని సాధించివుండిరి.

స్పేస్ (గగనం) లోకి యిప్పటికి అమెరికన్లు 26 వాహనాలను, రష్యన్లు ఎనిమిది వాహనాలను పంపినారు. వీటిలో యింకా తిరుగుతూనేవున్నవి అ. 16 వాహనాలు, ర. మూడు వాహనాలు. భూమిమీదవున్న వృత్తాంతజ్ఞాన యంత్రాలకు సమాచారాన్ని తెల్పేవి అ. తొమ్మిది, ర. ఒకటి. పృథివిని లేక యితర గ్రహాలనుచుట్టి క్రిందికి భద్రంగా చేరిన పుతయంత్రాలు అ. రెండు, ర. ఒకటి.

రష్యన్లు సైకిలించిన యంత్రాలు చాలబరువైనవి. అమెరికన్లు పైకిపంపిన అన్ని యంత్రాల బరువుకంటె రెండురెట్లు బరువైనవి రష్యన్లు పంపినయంత్రాలు. ప్రయోగం జంతువులు లేక యితర వస్తువులతో చేసినా యిద్దరు, మగ్గురు మనుష్యులు లోకాల పోయిగా కట్టె టంతవోటు రష్యా వాహనాలలో వుండి వడి. చిన్న వాహనాలను, యంత్రాలను సూక్ష్మంగా నడిపించడంలో నైపుణ్యాన్ని అమెరికన్లు ప్రదర్శించారు. పెద్దవాటిని పెద్ద రెత్తున ప్రయోగించి రష్యన్లు కృతార్థులైనారు.

ఈవిధంగా ఒకరితో ఒకరు పోటీపడి అమెరికా, రష్యా విజ్ఞానులు నక్షత్రమండలాన్ని సమీపిస్తున్నారు.

◆ ◆ ◆

ఈ సంవత్సరం స్వరాజ్యం సంపాదించుకున్న రాజ్యాలలో సైప్రస్ నీమకు 15 వ సెంబర్ వచ్చింది. ఈ సంవత్సరాంతం లోపుగా మారిటేనియా, నైజీరియా (ఆఫ్రికా) రాజ్యాలకు స్వరాజ్యంవస్తుంది. ఈ లెక్కన స్వతంత్రరాజ్యాలసంఖ్య 102 అవుతుంది. (రెండుజర్మనీలను, రెండు చైనాలను, రెండుకొరియాలను ఏకరాజ్యాలుగానే గణించడమైనది) ఆఫ్రికాలోని కాంగో సమాఖ్యలోని రాజ్యద్వయం విడిపడితే, స్వతంత్ర రాజ్యాలసంఖ్య 103 అవుతుంది. ఇవన్నీ ఐక్యరాజ్యసమితిలోకి వస్తావుంటే, సమితి సభ్యత్వం నూటికి మించిపోతుంది.

◆ ◆ ◆

క్రిన్యా (కెన్యాగాదిది, కీన్యాఅని దానిని పలకవలెనట) లో కమ్మంతో జాలుక్రితం ఒక వింత జరిగింది. నల్లవారిపై తెల్లవారి హుకూమత్ జరిగేకాపున ఒక తెల్లఅపరాధిని ఉరితీశారు! నిందితుని వయస్సు 28. అతడొక ఇంజనీరు. పేరు పీటర్‌పూల్. నేరం: తన కక్కలపై రాళ్ళువిసిరిన కోపంతో ఒకనాకరి – చాకిరివాలకుని కాల్చిచంపెను.

అపరాధికి మృత్యుశిక్షంవచ్చిన తలిదండ్రులున్నారు, ఇద్దరుబిడ్డలున్నారు, పెరిగతి ఏమవుతుంది అపరాధి పోతే? అని శ్వేతముఖ జనసమూహంలో కొంత ఆందోళన జరిగింది. అపరాధిని క్షమించవలసిందని విజ్ఞప్తులు తెల్పినవి. నల్లవారుకూడా కొన్ని విజ్ఞప్తులకై సంతకాలు పెడుతుంటే, ఆఫ్రికన్ల నాయకుడు టాం ఉంబయా ఆక్షేపించలేదు; కాని మాత్రం పెట్టననీ, అట్టివిజ్ఞప్తికి దేనికీ తాను అనుకూలుడు కాననీ ఆయన ప్రకటించినాడు. అంతే. ఆఫ్రికా విమోచనానికి నిరంతరం కృషిచేసే ఫెన్నర్ బ్రాక్వే (ఆంగ్లప్రముఖుడు) పీటర్‌పూల్ ఉరితీయబడితే నల్ల–తెల్ల జనం మధ్య వైషమ్యం పెరగవచ్చునుగనుక ఉరితీయవద్దని అన్నాడు.

కాని బ్రిటిష్ కాలనీల మంత్రిగానీ, కీన్యా గవర్నర్ రెనిసన్ గానీ చలించలేదు; కావలం అమలుజరిగేపద్ధతిలో తాము జోక్యంకల్పించుకోడానికి వారికి ఆధారం దొరకలేదు.

న్యాయం ఎట్టకేలకు తెల్లరాజ్యంలో నల్లవారికి కలిగిందిరా బాబూ! అని నల్లవారు ప్రకటించారు. తెల్లవారికి చాలమందికి బాధకలిగింది: "ఓడలు బండ్లు, బండ్లు ఓడలు అయిపోతున్నావా ఆఫ్రికాలో?"

◆ ◆ ◆

—తరువాత 11వ పేజీలో

## స్వాతంత్ర్యానికి తగని దేశం కాంగో!

కాంగో అధ్యక్షుడు కాసావూబూ ప్రధాని లుముంబాను బర్తరఫ్ జేసినట్లు ప్రకటిస్తే; లుముంబా కాసావూబూను పదభ్రష్టుణ్ణి జేసినట్లు ప్రకటించడంతో ఆ దేశంలో విపరీత పరిస్థితి ఏర్పడింది. ఈ దేశ నాయకుల అనైక్యతజూస్తే వీరు స్వాతంత్ర్యానికి తగరేమోననిపిస్తుంది.

ప్రధానికి రష్యా సాయం వుంది. అధ్యక్షుని ఐక్యరాజ్యసమితి బలపరుస్తుందా? రేడియోస్టేషన్ను, ఆదేశం ముఖ్యపట్టణమైన లియోపాల్డువిల్లి విమానాశ్రయాన్ని మూతవేసినవి ఐక్యరాజ్యసమితి సేనలు. ప్రధాని నెగ్గుతాడా, ప్రెసిడెంటు గెలుస్తాడా, అసలు కాంగో స్వాతంత్ర్యం నిలుస్తుందా చూడాలె.

# రష్యా మొగమోటానికిపోకుండా డాంగే వుదంతాన్ని వెల్లడించాలె!

****** క్రిటిక్ ******

గతవారం 'క్రిటిక్' బహిర్గతంజేసిన భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు కామ్రేడ్ డాంగే లండన్ బ్యాంకు ఖాతా వ్యవహారం యింతవరకు సమసిపోయేట్లు కనుపించడంలేదు. ఈ వ్యవహారం, భారత కమ్యూనిస్టుపార్టీలో ప్రచ్ఛన్న యుద్ధానికి హేతుభూతమయ్యేట్లున్నది. భారతదేశ సరిహద్దులపై చైనా జరిపిన దురాక్రమణ, భారత కమ్యూనిస్టుపార్టీలో అంతర్గత కలహాలను లేపింది. అటుతర్వాత రష్యా – చైనాల మధ్య చెలరేగిన సిద్ధాంత విభేదాలు, వాటిని తీవ్రతరం జేసినవి. ఇట్లా ఏదో ఒక సమస్యపైన భారత కమ్యూనిస్టుపార్టీలో ముఠాతగవులు అప్పుడప్పుడు తలెత్తుతూనే వున్నవి. కమ్యూనిస్టుపార్టీలోని ముఠాలకు, యిప్పుడు డాంగేవుదంతం చక్కని అవకాశమైంది.

భారత కమ్యూనిస్టుపార్టీ మూలపురుషులలో శ్రీ డాంగే ఒకరు. వారు అసలు భారత కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకులు. పార్టీలో ప్రారంభంనుండీ కామ్రేడ్ డాంగేని బలపరచే ప్రత్యేకవర్గమొకటున్నది. వారొక ముఠాకు నాయకులని చెప్పవచ్చు.

"విముక్తి సమరం" పేరుతో 1948–50 మధ్య, భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన సాయుధపోరాట ఉద్యమం రోజులలో శ్రీ డాంగే, సాయుధపోరాట చర్యలను విమర్శించిన వారిలో ప్రముఖులు. పార్టీ ఆదేశానుసారం, రహస్యజీవితం గడపకుండా జైలుకెళ్ళినందుకు, అప్పుడు (ఆ వుద్యమం కడపటి రోజులలో) క. పార్టీ ప్రధాన కార్యదర్శిగా వుండిన కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు డాంగేమీద నీలాపనిందలు

—తరువాత 11.వ పేజీలో

స్థాపితం : 1906. హెడాఫీసు : ఉడిపి (సౌత్‌ఇండియా)

The Canara Banking Corporation Ltd.,

ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్

లిమిటెడ్.

(షెడ్యూల్డు బ్యాంకు)

54 విండ్లుగా బాగా స్థిరపడిపోయి - ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, మహారాష్ట్ర, మైసూరు, పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో పరివ్యాప్తమై పలరితిగా 60 బ్రాంచిలు అల్లుకొనివుంటూ - అన్ని రకాల బ్యాంకింగ్ వ్యాపార లావాదేవిలను యీ బ్యాంకు కొనసాగిస్తున్నది. దేశమంతటా విజన్ని విర్పాట్లుగూడ కలిగివున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో యీ బ్యాంకు బ్రాంచీలు:-

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ * నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * చీరాల * తాడిపత్రి.

## కొవ్వూరు డి. ము. కోర్టులో

O. S. 272 of 59. E. P. 129 of 60.
శ్రీమతి మైలవరపు రామసీతాదేవి —D. H.
శ్రీ అరికెల వెంకన్న —J. D. R.

యీ సదరు డిక్రీదారుకే గాను జప్తులయి కేసుకు చెల్లని మార్కొండపాడు గ్రామం తాలూకు యీ గ్రామం పెరిక స 131/6 రులో యి 2-53 ట్లున్నా, యీ గ్రామం పెరిక 131/2 స ఒక్లో, యి 0-27 ట్లున్నా, స 447/5, 131/6 న్లు తాలూకు యి 1-43 ట్లున్నా పాటి నిశేషస్థలము చ. గ. 100 లు అందలి వున్న తాటి యీతల యిళ్లున్నా, పై కోర్టువారి యెదుట 20-9-60 తేదిన ఉదయం 10 గం|| లకు వేలము వేయబడును.

—ఎ. సుబ్రహ్మణ్యం - వాదిఅడ్వకేటు.

## నెల్లూరు డి|| ము|| కోర్టులో

O. S. 215 of 55 in E. P. 67 of 60.
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ —పిటీషనరు.
మహమ్మద్ అబ్దుల్ హఫీజ్ సాహెబు —రెస్పాండెంటు.

యీ డిక్రీ బాకీకిగా రెస్పాండెంటు తాలూకు నెల్లూరుటవును కిస్తు గిరిధిలోని 12-వ వార్డు, డోర్ స 432 రు గల యింటిని 10-10-60 తేదిన పై కోర్టువద్ద యీలము వేయుదురు. అరింధిపాట మున్సిపల్ పన్నుబాకీ 21-50 నయాపైసలకు లోబడి సర్కారు పాట రూ. 6000/- లు.

—మేనకూరు అదిశేషారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

## గురజాల డి|| ము|| కోర్టులో

O. S. 205 of 56. E. P. 488 of 59.
పంతింగి గురివయ్య —వాది-డి. హో.
గుండా రాములు—ప్రతివాది-జె. డి. ఆర్.

గుంటూరుజిల్లా, పల్నాడు తా|| గురజాల గ్రామంలో ప్రతివాది తా|| చార్జీ స్థిరాస్థి ఇష్టి హాజరు అయి వేలంపాటవలసిన చార్జీ ఆస్తివైనం:- కాపురంలోగిలికి హద్దులు:- [తూ] యీనాని యను బొజారు గ. 10 లు [ద] గుండా చిన రంగయ్య కాపురంలోగిలి గ. 10 లు [ప] గుండా వెంకట్రామమ్మ తా|| కాపురంలోగిలి గ. 10 లు [వు] గుండా వెంకటకృష్ణమ్మ గొమురుదు నరసింహ్యంలోగిలి గ. 10 లు. చతురము గ. 100 లు. ఇందులోవున్నట్టి పెంటి లోగిలి స్థలం సర్కారుపాట రు. 100/- O. S. స 67/32 రు మనవర్తి డిక్రీకిలోబడి సర్కారుపాట రూ. 100/- లు. యీలము వాయిదా 26-9-60 తేది. ఫైనల్ హియరింగు 3-10-60 తేది.

—లంకా శరభయ్యపంతులు-వాదివకీలు

## కావలి డి|| ము|| కోర్టులో

S. C. 614 of 58. E. P. 40 of 60.
పేరం వెంగయ్య ... —వాది.
దామచర్ల మాలకొండయ్య —ప్రతివాది.

యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 12-9-60 తేదిన బహిరంగముగా యీలం వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరుజిల్లా, కావలి తా|| పోలంపాడు గ్రామంలో ప్రతివాదికి మాన్యాభోగవంగల స 7 రు పట్టా సర్వే స 845/1 రు గల చేను ఆకే భూమికి హద్దులు:- [తూ] బెజవాడ రాఘవులుభూమి [ద] ఏరువ [ప] కడియాల కామమ్మభూమి [వు] వంగల్లు మాలయ్య భూమి. యీలోని యి 1-80 ట్లు మాగాణి సర్కారుపాట రూ. 1200/- లు.

—వేమూరి రాధాకృష్ణమూర్తి,
అడ్వకేటు.

# ఇతర జిల్లాలు

# రాష్ట్రంలో క్షామం

ఆంధ్రప్రదేశ్ క్షామపరిస్థితి వరుణదేవుణ్ణి తక్క అందరినీ కదలించింది. ఇటీవలవర్షం రాష్ట్రవ్యాప్తంగా లేదు. కనీసం వర్షం పడ్డచోట పచ్చిగడ్డి మొలవడానికి అవకాశమేర్పడి పశుగ్రాసం లభ్యంది, బావుల్లో త్రాగునీటి కొరత కొంత తీరవచ్చునని భావిస్తున్నారు. ఎండిపోయినపైర్లు యీ వర్షానికి చిగిర్చుతాయనే ఆశ కొందరికి వుండవచ్చునేమో కాని, వర్షానంతరం కాస్తున్న ఎండల తీవ్రతచూస్తే ఆయాశగూడ సన్నగిల్లుతున్నది. వారంరోజులలో కుంభవర్షం కురిసి, చెరువులు, బావులునిండి, పెంనేర్లు, నదులు, ప్రవహించితేతప్ప, ఘోరకాటకం బారినుండి ఆంధ్రదేశానికి విముక్తి లభించేట్లులేదు.

...డినవి. మెరక రైతులు తమ పశువులను తోలుకొని నెల్లూరుజిల్లాకు వలసవస్తున్నారట. ఇలాంటి క్షామపరిస్థితి వార్తలే తెలంగాణా ప్రాంతంనుండి, కోస్తా జిల్లాలనుండి వినవస్తున్నవి. రాష్ట్రమంతటా క్షామదేవత విలయతాండవం చేస్తున్నది.

### క్షామ నివారణకృషి

ఈ పరిస్థితుల తీవ్రతను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించినవి. క్షామపరిస్థితులను పరిశీలించి, తీసుకోవలసిన సహాయచర్యలను కూర్పు నిర్ణయించేనిమిత్తం యీ నెల 24 తేది 20 జిల్లాల కలెక్టర్ల సమావేశం జరపాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిశ్చయించింది.

### వెంకటేశ్వరుడు భగవంతుడుకాడా?

మైసూరు కౌన్సిల్‌లో ఒక సభ్యుడు ప్రమాణస్వీకారం చేయడంలో "భగవంతుని సాక్షిగా" అని మామూలుగా అనకుండా, "వెంకటేశ్వరుని సాక్షిగా" అన్నాడట. ఇది మామూలు పద్ధతికి విరుద్ధమని ఆక్షేపించి, వెంకటేశ్వరుని పేరు వుపసంహరింపజేసి, భగవంతుని పేరుతోనే ప్రమాణం చేయించారట.

వెంకటేశ్వరుడు భగవంతుడు కాడు కాబోలు!

# సహాయానికి ప్రభుత్వ ముందంజ

### రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి

రాష్ట్రంలో వర్షాభావం ఫలితంగా సాగుచేయబడుతున్న మొత్తం 6 కోట్లలో 3 కోట్ల ఎకరాలలో పంట దెబ్బతిన్నదని, రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితిని గురించి సమీక్షిస్తూ రెవిన్యూబోర్డు సభ్యులొకరు చెప్పారు.

### క్షామదేవత విలయతాండవం

అన్నిప్రాంతాలకంటే ముందు అనావృష్టికి గురైన రాయలసీమ జిల్లాలలో చెదురుగా అక్కడక్కడ జల్లులు మినహా మంచివర్షం పడినట్లులేదు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలనుండి వస్తున్నవార్తలు మరీ ఆందోళన కలిగిస్తున్నాయి. కర్నూలు జిల్లాలో వర్షాభావం ఫలితంగా 8 తాలూకాలలో 8 లక్షల మంది దుర్భిక్షానికి గురైనట్లు, రెండులక్షల ఎకరాలలో మెట్ట పంట, 25 వేల ఎకరాలలో వేరుశనగపంట దెబ్బతిన్నదని, ఆలూరు, మార్కాపురం, కోయిలకుంట్ల తాలూకాలలో కొన్నిగ్రామాలలో త్రాగడానికి నీరు లభించడంలేదని ఆ జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణచెట్టి ప్రకటించారు. జిల్లా మొత్తంమీద ధరలు పెరిగిపోయి, తిండిగింజలకు ప్రజలు కటకట పడుతున్నారు. అనంతపురం జిల్లాలోని ఏడు తాలూకాలలో — అనంతపురం, తాడిపత్రి, కదిరి, ఉరవకొండ, పెనుగొండ, ధర్మవరం, రాయదుర్గం తాలూకాలలో దుర్భిక్ష పరిస్థితులు విషమించాయని, చెరువులలో, బావులలో, పంటకాల్వలలో నీరు యింకిపోయిందని, ప్రభుత్వం సత్వరమే సహాయం చేయాలని ఆ ప్రాంతాల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. పాడిపశువులు పెట్టినా తిండిగింజలు కొనడానికి డబ్బులేదట. కడపజిల్లా పరిస్థితికూడా చాల దుర్భరంగావుంది. ఈ జిల్లాలో కె. సి. కాల్వక్రిందవున్న ప్రాంతం మినహా మిగతా ప్రాంతమంతా దుర్భిక్షానికి లోనయింది. కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి తాలూకాలలో కరువుపరిస్థితి మరింతగా విషమించిందట. రాజంపేట, పులివెందల తాలూకాలలో కరువు పరిస్థితులేర్ప...

క్షామంవలన అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఖర్చుచేయుటకు వీలుగా ప్రతి జిల్లాకలెక్టరు వద్ద లక్షరూపాయలువుంచాలని, రాష్ట్రప్రభుత్వం రాయలసీమలో క్షామనివారణకృషికి ప్రత్యేకంగా రు. 20 లక్షలు మంజూరుచేస్తూ నిర్ణయించింది. రైతులనుండి పన్నులు కావలసిన శిస్తులు, తక్కావిబుణాల బకాయీలు రాబట్టడానికి నిర్బంధంగా పనులు చేయరాదని రాష్ట్రమంత్రివర్గం నిర్ణయించింది. చౌకగా ఆహారధాన్యాలు సరఫరాచేసేనిమిత్తం నెయ్యి చౌకదుకాణాలు ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఆంధ్రప్రదేశ్‌కు యాభై వేలటన్నుల అహారధాన్యాలను (బర్మా బియ్యం) కేంద్రప్రభుత్వం యిప్పటికే విడుదలచేసింది. ఇది చాలదని మరొక 50 వేల టన్నుల ధాన్యం కావాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి అభ్యర్థన చేసింది. పార్లమెంటులో శ్రీ టి. యస్. విశ్వనాథరెడ్డి యిచ్చిన "కాల్ అటెన్షన్ నోటీసు"కు, ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప సమాధానమిస్తూ, యీ సందర్భంలో రాష్ట్రంకోరే సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేయగలదని, సెప్టెంబరు 8-వ తేదినుండి ఆంధ్రలో అనావృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాలను తాను దర్శించబోతున్నానని తెలిపారు.

ఢిల్లీలో కేంద్ర రివెన్యూ పౌరవ్యయ శాఖా మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారుకూడ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వివిధపక్షాల పార్లమెంటు సభ్యులను సమావేశపరచి, రాష్ట్రక్షామపరిస్థితిని చర్చించారు. మంత్రి శ్రీ కృష్ణప్ప, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారలుగూడా యిందులో పాల్గొన్నారు.

—కొరవ 10 వ పేజీలో

# కృష్ణాపట్నం రేవునుండి ఇనుపరాయి ఎగుమతి

నెల్లూరుకు సుమారు 14 మైళ్ల దూరంలో ముత్తుకూరు సమీపంలో ప్రభుత్వంచే చిన్న ఓడరేవుగా నిర్మింపబడుతున్న కృష్ణాపట్నం నుండి ఇనుపరాయి ఎగుమతి ఆగష్టు ఆఖరులో ప్రారంభమైనది. చిన్నపడవలద్వారా సరకును రేవునుండి సుమారు ఒకమైలుదూరములోవుండు పెద్ద ఓడలలోనికి చేర్చి, అప్పటనుండి ఎగుమతి జరుగుతున్నది. ఈ పద్ధతిద్వారా యీ మధ్య కొంత యినుపరాయి జపానుకు ఎగుమతి చేయబడిందికూడా.

కృష్ణాపట్నం ఓడరేవు ఎగుమతులను గూర్చి స్టేట్‌ట్రేడింగు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వున్నతోద్యోగి, శ్రీ యస్. యల్. నాయుడు 5 తేది గూడూరులో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ వివరించారు.

నెల్లూరు రైల్వేస్టేషన్‌లో బళ్లారి వగైరా ప్రదేశాలనుండి చేర్చబడుతున్న ఇనుపరాయిని కృష్ణాపట్నంరేవుకు రవాణాచేసే కార్యక్రమ ప్రారంభోత్సవం సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గత 21 తేది వుదయం జరిగింది. తీరవాణాను కోవూరు వాస్తవ్యులు శెట్టి సోదరులు "రెడ్డిబ్రదర్స్" పేరుతో నిర్వహిస్తున్నారు.

కృష్ణాపట్నం రేవునిర్మాణం, బహుకాలం ఆందోళనలేని కారణంవల్ల కాబోలు, అనుకున్నంత చురుకుగా జరుగుటలేదు. ఎన్నో సంవత్సరాలుగా అత్యంత వుపయోగకరమైన సహజరేవుగా పేరుపొంది, దానినిర్మాణానికి ఎంతో కాలంక్రితం ప్రారంభోత్సవం జరిగినా పనిమాత్రం తాపీగా జరుగుతున్నది. ఆంధ్రదేశంలోని వివిధ రేవులకు పలుసౌకర్యాలున్నవిగాని, యీ చిక్కు రేవుమాత్రంలేదు. దీనికి కారణం స్థానికపత్రికలు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యధోరణితప్ప వేరుగాదు.

ఆంధ్రదేశంలోని అన్ని రేవులకంటే కృష్ణాపట్నం మద్రాసుకు చేరువలో వున్నందువల్ల ఎగుమతి దిగుమతుల విషయంలో ఎక్కువ ప్రాముఖ్యంగా వుండడమేగాక, రాష్ట్రప్రభుత్వానికి అదనపుఆదాయాన్నికూడా చేకూర్చగలదు. ఈ రేవు నెల్లూరు, రాయలసీమలకు

—కొరవ 10 వ పేజీలో

# జిల్లా క్షామనివారణ కార్యక్రమాలకు 11 లక్షలు

## మైనర్ ఇర్రిగేషన్, రోడ్లపనులకు ప్రాధాన్యం: బావులకు సబ్సిడీ

## కంచెపుల్లర్ల రద్దు : ప్రభుత్వ ఋణాలవసూళ్లు వాయిదా

### నెల్లూరులో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

రాష్ట్రంలోని క్షామపరిస్థితులను స్వయంగా చూచి, విని, అవసరసహాయానికి ఎప్పటికప్పుడు వుత్తర్వులుచేసి, ఆపదలోవున్న ప్రజలను ఆదుకొనుటకు శరవేగంతో సంచారంచేస్తున్న ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు, 6 తేది చిత్తూరు నుండి కారులో నెల్లూరు విచ్చేశారు. జిల్లాపరిషత్తు కార్యాలయంలో ప్రజాప్రతినిధులను, అధికార్లను కలుసుకున్నారు. అప్పటప్పటా వచ్చుగా వుండడంతప్ప, నెల్లూరుజిల్లాలోగూడా క్షామం తాండవిస్తున్నదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

క్షామనివారణ సహాయకార్యక్రమాల క్రింద–మైనర్ ఇర్రిగేషన్, రోడ్లు,బావుల సబ్సిడీ, తక్కావిఋణాలు మున్నగు వాటికి – సుమారు 11 లక్షల రూపాయలను మంజూరుచేశారు. జిల్లాలో ఆదనంగా 50 చౌకడిపోలను ప్రారంభించవలసిందిగా ఆదేశించారు. ప్రభుత్వఋణాల చెల్లింపును యీ ఏడుకు వాయిదావేశారు. కంచెపుల్లర్లను రద్దు జేస్తూ, అడవులలో పశువులను స్వేచ్ఛగా మేపుకొనుటకు, పశుగ్రాసం తెచ్చుకొనుటకు అవకాశం కల్పించారు.

జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమితి అధ్యక్షులు, శాసనసభ్యులు, కలెక్టరు, డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు పాల్గొన్నారు. రివిన్యూబోర్డు ప్రథమసభ్యుడు శ్రీ కె. యం. ఉన్నికృష్ణన్ గూడా పాల్గొన్నారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రంలో క్షామపరిస్థితులను వివరిస్తూ, తాను పర్యటించిన 700 మైళ్ళప్రాంతంలో – టి. కె. సి. కాలువక్రింద, చిత్తూరు చుట్టుప్రక్కల తప్పగావుండడంతప్ప – క్షామపరిస్థితి భయంకరంగావున్నదని; గుత్తిడిలో మెల్ల కోస్తమన్నట్లుతప్ప నెల్లూరుజిల్లా పరిస్థితిగూడా అంతకు భిన్నంగాలేదని, యీ జిల్లాలోగూడా మెట్టతాలూకాలకు యెక్కువసహాయం అవసరంగా వుంటుందని తానభిప్రాయపడుతున్నానని చెప్తూ, సహాయ కార్యక్రమాలకు సూచనలు చేయవలసిందిగా కోరారు.

ప్రథమంలో దగ్గ సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద తనతాలూకా పరిస్థితిని వివరించి, కంచెపుల్లర్లను రద్దుచేయవలసిందిగా కోరగా, కరువునివారణక్రింద నిర్మించవలసిన రోడ్డుపనులను సూచించారు. జిల్లాపరిషత్తుసభ్యులు శ్రీయుతులు కేమిరెడ్డి అయ్యపరెడ్డి, కోరాబత్తిన చిన్నయ్య, వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి, ఉదయగిరి కాంగ్రెసువాది శ్రీ ఇమ్మడిశెట్టి వెంకటసుబ్బయ్య ప్రభృతులు తమతమ ప్రాంతంలో పరిస్థితులను వివరించారు. అందరూ శిస్తు, ప్రభుత్వఋణాల నిర్బంధవసూళ్లు వెంటనే నిలుపాలనికోరారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. వెంకటనాయుడుగారు ప్రసంగిస్తూ, క్షామక



కోడ్ క్రిందకురాని ప్రాంతాలలోకూడా క్షామనివారణ కార్యక్రమాలు చేపట్టాలని చెప్తూ, అంచనాలు సిద్ధంగావున్న మైనర్ ఇర్రిగేషన్ పనులకు 5 లక్షలు కేటాయించాలని కోరారు. బావుల మీద ఆధారపడిన గ్రామాలకు వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరారు.

కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య డెల్టాప్రాంతంలోగూడా చౌకడిపోలు పెట్టాలని, ఋణాలవసూళ్ళు ఆపుదల చేయాలని కోరారు. వెంకటగిరి శాసనసభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి తాలూకాపరిస్థితులు వివరించిన అనంతరం, క్షామనివారణపనులు సూచించారు. శిస్తులు, ఋణాలవసూళ్ళు ఆపాలన్నారు.

కడకట బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ, తాను పర్యటించిన ప్రాంతంలో యెవరూ గంజికేంద్రాలను కోరలేదని, యిది

—మిగతా 11 వ పేజీలో

నవభారత నిర్మాతలు

సహకార, ప్రగతి భావాలకు ప్రోత్సాహం



1959 సం. లో దేశంలోకెల్లా ఉత్తమ గ్రామసేవక బహుమానం, మైసూరు రాష్ట్రంలోని చిత్రదుర్గ జిల్లాకు చెందిన దేవనగిరి సమాజాభివృద్ధి కేంద్రంలోని వి. యస్. కర్జిగికి లభించింది. ఇతని వయస్సు పాతికేళ్లు మాత్రమే.

మూడేళ్లనాడు ఈ కేంద్రంలోని ఆలూరు సర్కిల్‌లో గ్రామసేవక్‌గా చేరాడు కర్జిగి. ఈ మూడేళ్లలోనూ ఆ సర్కిల్‌లో వ్యవసాయం, పశుపాలన, సహకారం ఎంతో అభివృద్ధిచెందాయి.

ఉదాహరణకు – ఈ కేంద్రం తెరవక పూర్వం, అంటే 1957 అక్టోబరునాటికి చక్కగా వ్యవసాయం జరిగే భూమి కేవలం 29 ఎకరాలయితే, 1959 సెప్టెంబరు నాటికి 248 ఎకరాల భూమి అద్భుతంగా సాగులోనికి వచ్చింది.

స్వయంసహాయం, సహకారం, ప్రగతి వంటి భావాలను కర్జిగి వంటి గ్రామసేవకులు ప్రచారంచేసి, పల్లెవాసులను ప్రోత్సహించడంద్వారా నవభారత నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తున్నారు.

ప్రణాళిక ద్వారానే సంపద, శ్రేయస్సు

ప్రణాళిక కోసం కృషి చేయండి-ప్రణాళిక కోసం పొదుపు చేయండి



DA 60/314

# నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

## వంగల్లు - దశరథరామరెడ్డి మంత్రివర్గ పక్షమా?

రాష్ట్ర రాజకీయాలలో శ్రీయుతులు వంగల్లు కోదండరామరెడ్డి, బేజాల దశరథ రామరెడ్డిగారలు మంత్రివర్గం పక్షం—అంటే శ్రీ సంజీవరెడ్డి గారి వర్గమే—వహిస్తారని రూఢిగా తెలుస్తున్నది. మొన్న ఎన్నికల సంఘం ఎన్నికలో శ్రీ కోదండరామరెడ్డి గారు అధికారవర్గ అభ్యర్థులకే బలపరచారు. దశరథరామరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు కాదు కాబట్టి, అప్పుడు ఆ పరీక్ష పుదయించలేదు.

జిల్లాలో తిరుగా అసైక్యతకు తమవైఖరి దారితీస్తుందని తెలిసినా, వీరు మంత్రివర్గాన్ని సమర్థించుటకు కారణం, తమతమ నియోజక వర్గాలకు ప్రాణప్రదమైన కావలి—కనుపూరు కాల్వలవంటి పనులను సాధించుకొనుటలో అధికారంలో వున్నవారి సహాయసానుభూతులను ఆపేక్షించుటకేనని తెలుస్తున్నది. అదీగాక, పంచాయతీ అధ్యక్షుల సంఘ అధ్యక్ష ఎన్నికనాటి సుహృద్భావం, ఐక్యత, ఏ.సి.—వంగల్లు మధ్య ఆవిమ్మట సన్నగిల్లుతూ, సమితి ఎన్నికల సమయానికి పూర్తిగా చెడిపోయింది. తాను ఏ.సి.ని సమర్థిస్తున్నా, పంచాయతీ ఎన్నికల సందర్భంలో తన నియోజకవర్గంలోకూడా, తనకు వ్యతిరేకంగా శ్రీ సుబ్బారెడ్డివర్గంవారు పనిచేశారనే అసంతృప్తి వారిలో వుండినది. కనుపూరుకాల్వ విషయంలో శ్రీ ఏ. సి. అనుసరించిన వైఖరి కూడా వీరిలో కొంత వ్యతిరేకభావాన్ని కల్గించినట్లుంది. ఇక్కడు సుబ్బారెడ్డిగారికి భిన్నంగా వీరు వ్యవహరించుటకు బహుశా పరిధానకారణాలు యివిగానే వుంటవేమో!

శ్రీ దశరథరామరెడ్డిగారు మాత్రం తనకు వర్గాలు లేవన్నారు. కాని కావలికాల్వ వగైరాల దృష్ట్యా వీరూ అధికారవర్గాన్నే సమర్థించవచ్చు.

ఈ విధంగానే జిల్లాలో మరికొందరు శాసనసభ్యులెవరైనా వున్నారో లేదో మాకు తెలియదు. కాని దీనివల్ల మరలా అసైక్యత, పరస్పర భిన్నవైఖరులు ప్రబలి, జిల్లా తిరుగా రెండుగాచీలి, పరిత విన్నవిషయమూ వివాదాస్పదమవుతుంది. ఇది జిల్లాకు గాని, జిల్లా ప్రజలకుగాని మంచిదిగాదు. ఇదివరలోవలెనే యీ నాయకులు చీలకుండటం అందరం అభిలషించదగిన విషయం.

◆ ◆ ◆

మొన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు నెల్లూరు వచ్చినపుడు పంతకాలనేరిచి చేసినట్లులేదు. బహుశా శ్రీ సుబ్బారెడ్డి గారి జిల్లా కాబట్టి, ఆ బాధ్యత నిర్వహణకు వారే నియుక్తులై వుండవచ్చు. తమ వర్గంవాడు కాదనే అనుమానంగల మిత్రులైనా ఒక శాసనసభ్యుని ఆ వకీలువారికి సంతకం పెట్టవద్దని కోరారన్నారు. ఆ సభ్యుని మేనుడి గనే ఆయన సంతకాలప్రసక్తి రాలేదన్నారు.

సంజీవయ్యగారు నాయకుడుగా వుండుటకు తమకేమీ ఆక్షేపణలేదని, కాని వారు మంత్రివర్గాన్ని పునర్నిర్మించవలెనని కోరుతుండని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పలుకుచ్చినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని విషయంలో గాని, పార్టీ నాయకుని విషయంలో గాని అవిశ్వాసతీర్మానాలు పెట్టుటకు మాయూలు మెజారిటీ చాలదని, మూడింట రెండువంతుల సంఖ్యాబలం అవసరంలేదని, ప్రజాస్వామ్యయుతంగా జరిగే సంస్థాయెన్నికల విషయంలో యెవ్వటా యీ సాంప్రదాయమే అనుసరించబడుతుండనిగూడా వారు పలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

## కావలి-కనుపూరు కాల్వలు: ఢిల్లీకి రాయబారం

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మూడవ ప్రణాళిక యీ నెల మూడవ వారంలో ఢిల్లీలో తుదిరూపం పొందబోతున్నది. అందువల్ల కావలి — కనుపూరు కాల్వలను ప్రణాళికలో చేర్పించేకృషి నిమిత్తం శ్రీయుతులు వంగల్లు కోదండరామరెడ్డి, బేజాల దశరథ రామరెడ్డిగారలు 13 తేది హైదరాబాదు పోయి, అచ్చటనుండి 15 తేది ఢిల్లీ చేరబోతున్నారు.

ఈ కాల్వలను ప్రణాళికలో చేర్పించుటలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సహకరించగలదని అందరు మంత్రులు హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ కాల్వలకు సంబంధించి ఒకవున్నతాధికారవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి, చర్చించివున్నారుకూడా. కేటిరాష్ట్ర రాజకీయాలతో సంబంధంలేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో యీ కాల్వల విషయంలో సహాయపడగలదనే విశ్వాసం కనబడుతున్నది. ఢిల్లీలో శ్రీ గోపాలరెడ్డిగారి కృషి, సహాయం వుంటవి.

కాని ప్రణాళికాసంఘం వీటి నామోదిస్తుందనే నమ్మకం కనపడడంలేదు. శ్రీ కోదండరామరెడ్డి — దశరథరామరెడ్డిగారల కృషి సఫలంకావాలని ఆకాంక్షిస్తున్నాము.

## సోమశిల ప్రాజెక్టు

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన 2 తేది జరిగిన సోమశిలప్రాజెక్టు కమిటీ కార్యవర్గ సమావేశంలో జిల్లా ఆర్థికాభివృద్ధికి, దేశ ఆహారసమస్యా పరిష్కారానికి దోహదకారులైన సోమశిల, కావలి — కనుపూరు కాల్వలను మొదటి రెండు ప్రణాళికలలో చేర్చనందుకు ప్రజల ఆగ్రహంగమును ఆగ్రహమును రాష్ట్రప్రభుత్వానికి తెలియచేస్తూ; యీ మూడుస్కీములను మూడవ ప్రణాళికలోనైనా చేర్చవలసిందిగా కోరుతూ; కావలి—కనుపూరు కాల్వలకని రెండవ ప్రణాళిక కాలంలోనే ప్రారంభించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ; జిల్లాలోని శాసనసభ్యులు వీటివిషయంలో మిక్కిలి శ్రద్ధతో పనిచేయవలయునని కోరుతూ తీర్మానించారు.

నెల్లూరు జిల్లా పూర్తిగా విఫలమైన యీ సమయంలో సోమశిల అవసరాన్ని నొక్కి చెప్పబనిలేదు. కాని సోమశిల సు ప్రణాళికాసంఘం ఆమోదించే అవకాశమే లేదు. అందువల్ల కావలి—కనుపూరు కాల్వల కైనా తీవ్రంగా ఆందోళనచేయుడం అవసరం.

## క్షయాసుపత్రి: అనధికారసంఘం

1947 లో నిర్మాణమై, క్షయాసుపత్రి నేటి అభివృద్ధికి కారణమైన, అనధికార సంక్షేమనిధి సంఘస్థానంలో, జిల్లాకలెక్టరు అధ్యక్షుడుగా అధికార సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజుగారి హుకుమట. ఒక్క నెల్లూరులోనే గాక రాష్ట్రమంతటా యిలాంటి సంఘాలను నిర్మించవలసిందిగా వారి వుత్తరువులట.

నెల్లూరులో శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారు అధ్యక్షులుగా, ప్రథమంలో స్వర్గీయ చుండూరు సుబ్బయ్యశెట్టి — ప్రస్తుతం శ్రీ ఒక్కేటి విశ్వనాథరావు పంతులు కార్యదర్శులుగాగల యీ సంక్షేమనిధి సంఘం క్షయాసుపత్రి దినదినాభివృద్ధికి అవిరళంగా సేవచేస్తున్నది. ప్రథమంలో 3½ లక్షల రూపాయల సంక్షేమసంఘ నిధితో నిర్మాణమైన భవనాలలో, స్పెషల్ వడకలతో కలిపి, 52 పడకలతో ప్రారంభమైన యీ ఆస్పత్రి; యీనాడు పునాదులైన దారం విరాళాలతో సుమారు 158 ఆదనపు పడకలతో, ఫొటో థియేటరు, తగిన పరికరాలు, రోగులు వారికి సంబంధించిన వారికి సౌకర్యంగా వెనమొంటు, డిస్పెన్సరీ, ఆపరేషన్ థియేటరు, తగిన పరికరాలు, రోగులు వారికి సంబంధించిన వారికి సౌకర్యంగా మొనటలతో రాష్ట్రంలోనే ప్రభుత్వ ఆధ్వర్యాన నిర్వహింపబడే క్షయాసుపత్రులలో ప్రథమ స్థానం వహిస్తున్నది. ఇవిగాక బ్లడ్‌బ్యాంకు, పిల్లలవార్డు విస్తరణ, మున్నగువాటికి సాహాయాలు జరిగి, నిర్మాణంలో ప్రభుత్వ అనుమతికి నిరీక్షిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో ప్రభుత్వం యిప్పటికి 40 పడకలవార్డు ఒకటి, ఫొటో థియేటరు డిపార్టుమెంటు భవనం, కవరకీ గదియాత్రిం కట్టించింది. ఆ 40 పడకల వార్డు యింకా ప్రారంభించబడలేదుకూడా.

పలుకుబడిగల అనధికారుల కమిటీవుండబట్టి, దాతలను ప్రోత్సహించుటకుగాని, విరాళాలు వసూలు చేయుటకుగాని, యింత అభివృద్ధిని సాధించుటకుగాని సాధ్యమైంది. ఏ ఒక్క ప్రదేశంలోకూడా కొన్ని నెలలపాటు స్థిరంగా నిలువని కలెక్టరు తదితర అధికార్లతో సంఘం ఏర్పాటైతే, వారికి దీని అభివృద్ధిపట్ల ఏమి ఆసక్తివుంటుంది? ఎందుకు పనిచేస్తారు? అదీగాక తమ అధికార కార్యకలాపాల నిర్వహణకే కాలం చాలని యీ వుద్యోగులు, యిలాంటివాటిపట్ల తమదృష్టిని సారించడానికి వ్యవధి ఏమాత్రమైనా వుంటుందా? ఇంతేగాక, వీరు ఏ దాతలను అడుగగలుగుతారు? ఎవరు యిస్తారు? ఎవరు ముందుకువస్తారు? అందువల్ల అనధికార్ల ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధిచెందుతున్న యీ సంస్థను అధికార్ల చేతిలో పెట్టి ఆ అభివృద్ధిని కుంటుపరచవద్దని కోరుతున్నాము. ఇప్పుడు అనధికార సంఘంలోకూడా కలెక్టరు, డి. యం.వో., క్షయాసుపత్రి డాక్టరు, జిల్లాజడ్జి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వగైరా జిల్లా అధికార్లంతాకూడా సభ్యులు. కావున యీ కమిటీని రద్దుచేసి ఆస్పత్రి అభివృద్ధిని ఆటంకపరచవద్దని కోరుతున్నాము.

## కుష్టుఆస్పత్రి ఏమైంది?

నెల్లూరులో కుష్టురోగుల ఆస్పత్రి స్థాపనకు తాను లక్షరూపాయలు విరాళమివ్వగలనని శ్రీ తిక్కవరపు రామరెడ్డి గారు, కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ ముందు, ప్రకటించి మూడేళ్లు కావస్తున్నది. శ్రీ కర్మార్కర్ రామరెడ్డిగారి విరాళానికితోడు ప్రభుత్వమూ కొంత మొత్తంచేర్చి ఆస్పత్రి నిర్మిస్తామని అక్కడే ప్రకటించారు. దాతనిశ్చయం తొందరచేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంలో యీ నాటికీ చలనం కనపించదు. సామాజికకర్తవ్యాన్ని ప్రబోధించే ప్రభుత్వం, కానివాడు కోట్లు కుసులజేసే ప్రభుత్వం, తామంగా ముందుకువచ్చే దాతల దానాన్ని యింత పరిశంపనీయంగా నిరాదరించుటకుంటున్నది!

కుష్టురోగుల ఆస్పత్రికి కొండాయపాలెం సమీపంలో, మంచినీటి వసతితో, 50 ఎకరాల ప్రదేశం నిర్ణయమైంది. రాష్ట్ర వైద్యశాఖాధికారి మేజర్ శ్రీ కె. యన్. రావు యిది మంచి ప్రదేశమని మూది అభిప్రాయం వెలిబుచ్చారు; స్థానికాధికార్లు యీ స్థలాన్ని మంజూరు చేయుటకు ఎలాంటి ఆక్షేపణాలేదన్నారు; ఈ ప్రదేశంలో ఆస్పత్రి స్థాపనకు మునిసిపాలిటీ తన ఆమోదాన్ని తెలిపింది. ఇక యీ స్థలాన్ని స్వాధీనం చేయుటకు ఇంత విలంబనం ఎందుకు జరగాలనో ఆశ్చర్యంగా వుంది. స్థలం స్వాధీనంచేసివుంటే యీనాటికి భవనాలు నిర్మాణమై, ఆస్పత్రి ప్రారంభోత్సవం కూడా జరిగిపోయివుండేది. మేజరు శ్రీ రావు గారైనా రివెన్యూబోర్డును తొందరచేసి, యీ స్థలాన్ని స్వాధీనం చేయించి, ఆస్పత్రినిర్మాణం తక్షణం జరుగుటకు సహాయపడవలసిందిగా కోరుతున్నాము.

హైదరాబాదులోతప్ప, మనరాష్ట్రంలో యెచ్చటా కుష్టురోగుల ఆస్పత్రిలేదు. కుష్టువ్యాధి క్షయవలె గాలిలోవ్యాపించే అంటువ్యాధికాదు. క్షయాసుపత్రి టవునుకు అనుకొనివున్నట్లుగా, ఎంతో దూరాన వుండబోయే కుష్టురోగుల ఆస్పత్రి స్థాపనకు మనకు ఆక్షేపణ వుండవలసిన అవసరంలేదు.



రాష్ట్రపతి పోలీస్ పతకం పొందిన, హైదరాబాదు సి.ఐ.డి. శాఖ విజ్ఞానశాస్త్ర విభాగంలో ఇన్‌స్పెక్టరుగాపనిచేస్తున్న, కోవూరు తాలూకా జన్నవల్లి వాస్తవ్యుడు

శ్రీ యం. వెంకటరత్నంనాయుడు

బి. యస్‌సి.,

## జిల్లా కలెక్టరుగా శ్రీ జి. వి. రామకృష్ణ

నెల్లూరుజిల్లా కలెక్టరుగా శ్రీ జి. వి. రామకృష్ణ ఐ. ఏ. యస్. గారు నియమింపబడి నిన్న (8 తేది) చార్జికూడ తీసుకున్నారు.

శ్రీ రామకృష్ణగారు పూర్వం విజయవాడ సబ్‌కలెక్టరుగా, ఆతర్వాత ఇండియా ప్రభుత్వ సర్వీసులో పనిచేసినారని తెలుస్తున్నది. వీరు తమిళులట.

శ్రీ యం. యం. బేగ్ స్థానంలో తాత్కాలికంగా కలెక్టరుగా పనిచేస్తూండిన శ్రీ కె. వి. నటరాజన్ మళ్లీ నెల్లూరుజిల్లా జాయింటు కలెక్టరుగా నియమింపబడ్డారు.

జాయింట్ కలెక్టరు శ్రీ యస్. యం. హుస్సేన్, రివెన్యూబోర్డు జాయింట్ సెక్రటరీగా నియమింపబడ్డారు.

## కోర్టులోవున్న బ్రాంది బుడ్లు మాయం!

నెల్లూరు అడిషనల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గారి కోర్టు కస్టడిలోవుండిన 23 బ్రాందిబుడ్లు మాయమైనట్లు, యీ నెల 6వ తేది కనుగొనబడింది. వీటి ఖరీదు రు. 300 లకు లోపుగానే వుంటుందట. ఈ దొంగతనం ఎట్లా జరిగిందో ఆశ్చర్యంగా వుంది.

16-6-60 తేదీ నెల్లూరు కోటమిట్టలో పాంచు చేరి నుండి పాంటీయార్ కారులో తీసుకొనిపోబడి, దొంగపోలీసు చేత పట్టుబడిన [illegible] 600 గ్రాంబుల్ల తాలూకు స్టాకు నుండి పై 23 గ్రాంబుల్లు మాయమైనవని తెలుస్తున్నది.

కోర్టు స్వాధీనంలోవున్న యీ బాంబుల్ల [illegible] నెల్లూరుజిల్లా సెషన్సు జడ్జీగారు, హైకోర్టుకు రిపోర్టు చేసినారని అంటున్నారు.

## లక్ష్మీకాంతం నిధి

[illegible] అనుభవులు గోల్పోయిన లక్ష్మీకాంతం కుటుంబ సహాయార్థం నిధి సేకరించుటకు [illegible] జరిగి, కమిటీకూడా ఏర్పడింది గాని, కృషిమాత్రం జరుగలేదు. లక్ష్మీకాంతం అకాల, విషాదమరణంతట్లు; భార్య, ఏడుగురు బిడ్డలుగల ఆతని కుటుంబ నిస్సహాయతపట్ల హృదయం ద్రవించనివారు, సానుభూతి చూపనివారులేరు. కాని క్రియారూపంలో వారి కుటుంబానికి యీనాటికి [illegible] సహాయం అందకపోవడం [illegible].

[illegible] పెద్దమనుషులు [illegible] కార్యదర్శిగా [illegible] లక్ష్మీనరసారెడ్డిగారికి చేరినట్లులేదు. [illegible] లక్ష్మీనరసారెడ్డి [illegible] లక్ష్మీకాంతం కుటుంబానికి [illegible] నెల్లూరు జిల్లాలోని [illegible] లక్ష్మీనరసారెడ్డిగారిచేర యీ నిధికి [illegible] లక్ష్మీకాంతం కుటుంబానికి [illegible] ఆ నిధి కార్యకర్తలతోపాటు, మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

## మద్రాసు మోటారు ఇన్సూరెన్సు కంపెనీ

దక్షిణ భారతదేశ బస్ రవాణాలో పను [illegible] టి. వి. యస్. వారి మద్రాసు మోటారు, జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ బ్రాంచి ప్రారంభోత్సవం 29వ తేదీ [illegible] నెల్లూరు [illegible] బస్ [illegible]

## పెండ్లికట్నం రూ. 26 లు

శ్రీ [illegible] రూ. 10/- లు.
[illegible] శ్రీ సి. [illegible] 27 తేదీ [illegible] రూ. 16/- లు.
"జమీన్ రైతు"కు [illegible] ధన్యవాదములు. [illegible]

—సం. జ. రై.


కోరారు. మహబూబ్ ఖాన్ గారు [illegible] కంపెనీ [illegible] అభిప్రాయ [illegible]

ఆంధ్రలో పాటి [illegible] మొదటిబ్రాంచి నెల్లూరు. ఈ బ్రాంచి మోటారు ఇన్సూరెన్సు వ్యాపారంలో [illegible] రాష్ట్రమంతటికీ [illegible] ఆశిద్దాం.

## కోడూరు బస్ ప్రమాదం

5 తేదీ సాయంత్రం కోడూరునుండి తిరిగి రావడంలో [illegible] మొదలియార్ సర్వీస్ కు చెందిన ఒకబస్ కాటిచెట్టుకు గుద్దుకొని, చిన్నప్రమాదానికి లోనైనది. కోడూరు గ్రామ [illegible] శ్రీ [illegible] స్వల్పదెబ్బలని, [illegible] నెల్లూరు [illegible] చికిత్స చేసి [illegible] తెలుస్తున్నది.

ఈ బస్సులవల్ల ప్రయాణీకులు [illegible]



ఇటీవల తిరుపతిలో జరిగిన నాటక కళాపరిషత్తులో నాటక, నాటిక పోటీలలో ఉత్తమ నటిగా ప్రథమ బహుమతి పొందిన నెల్లూరు నటి కుమారి పుష్పలత

[illegible] కాలం [illegible] వుంచి, [illegible] నాము.

## సభలు - సమావేశాలు

నెల్లూరుపట్టణ [illegible] కార్యకర్తల [illegible] రాష్ట్రపార్టీ అధ్యక్షులు శ్రీ [illegible] రెడ్డిగారి అధ్యక్షతన 18 తేదీ [illegible] రెడ్డిగారు [illegible] రాష్ట్ర జిల్లా [illegible] జరిగినది.

జిల్లా [illegible] కార్యవర్గ సమావేశం [illegible]

ఆంధ్ర గ్రంథాలయసంఘ నెల్లూరుజిల్లా శాఖ సర్వసభ్యసమావేశం యీ నెల 18 తా. 3 గంటలకు పురమందిరమున వర్ధమాన సమాజములో జరుగునని; కార్యదర్శి — జిల్లా స్థానిక గ్రంథాలయ కమిటీ [illegible] ఎన్నిక [illegible] వన్నదని, జిల్లాలోని అన్ని గ్రంథాలయాలు, [illegible] శ్రీ [illegible] రెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

## పెండ్లిండ్లు

[illegible] పి. వి. [illegible] రెడ్డిగారి సోదరుడు వి. జనార్దనరెడ్డికి, పార్లపల్లి [illegible] గారి ఆడపడుచు సౌభాగ్యవతి [illegible] కు, [illegible] 31 తేదీ నెల్లూరు [illegible]

నెల్లూరు బస్ యజమాని శ్రీ యల్. [illegible] శ్రీ [illegible] గారి పెద్దకుమారుడు శ్రీ [illegible] శ్రీ [illegible] సౌభాగ్యవతి [illegible] 31 తేదీ [illegible] శ్రీ [illegible] పన్ని [illegible]

ఆత్మకూరు తాలూకా [illegible] పంతన్న కుటుంబీకులు శ్రీ [illegible] పుత్రుడు శ్రీ [illegible] పుత్రిక సౌ. [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible] 31 తేదీ రాత్రి నెల్లూరు శ్రీ [illegible] వివాహమహోత్సవాలు జరిగినవి.

## వర్షం

జిల్లా అంతటా పుష్కలంగా వర్షం కురిసింది గత 29 తేదీనుండి 7 తేదీ వరకు వివిధ తాలూకాలలో కురిసిన వర్ష వివరం:

నెల్లూరు 4⅓, ఆత్మకూరు 5⅓, రాపూరు 2 2/3, గూడూరు 6, వెంకటగిరి 3, సూళ్లూరుపేట 5⅓, కావలి 2⅓, కోవూరు 3⅓, ఉదయగిరి 2⅓, కందుకూరు 6⅓, కనిగిరి 2⅓, పొదిలి 3 2/3, దర్శి 2⅓ అంగుళ్లు.

## ఏటికి నీళ్లు

పెన్నకు నీరు వచ్చింది. నిన్నటికంటే యీ రోజు ఒక అడుగు ఎక్కువైనవి. 9 తేది ఉదయం ఏట్లో 10. 1 అ. నీరు వున్నది.

## నీటిమట్టం

| | |
|---|---|
| నెల్లూరు ఆనకట్ట మీద | 2. 1 అ. |
| సంగం ఆనకట్ట మీద | 2. 3 అ. |
| కనిగిరి రిజర్వాయరు | 11. 65 అ. |
| పర్వేపల్లి ,, | 8. 20 అ. |
| నెల్లూరు చెరువు | 11. 70 అ. |

అన్ని కాలువలు నిండుగా పారుతున్నవి.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పు 1.కి | 395— 0—0 |
| తెల్లకేవళ్లు | ,, | 325— 0—0 |
| చుక్రకేవళ్లు | ,, | 320— 0—0 |
| మొ॥ బియ్యం | 166 శే॥ | 52— 8—0 |

## నెల్లూరు సినిమాలు

| | |
|---|---|
| శేష మహల్: | జల్సారాయుడు (తెలుగు) |
| [illegible]: | [illegible] |
| [illegible]: | [illegible] |
| [illegible]: | [illegible] |
| [illegible]: | [illegible] |
| [illegible]: | [illegible] (హిందీ) |
| [illegible]: | [illegible] ,, |
| [illegible]: | [illegible] ,, |

King of Banaras Silk Sarees
**Ajantha Silk House**
WHOLE SALE & RETAIL CLOTH MERCHANTS
RANGANAYAKULPET
NELLORE - 1 (A.P.)
Prop:
M. G. JAYARAM.

## యిల్లు అమ్మబడును

నెల్లూరు వెంకట్రామాపురంలోవుండు [illegible] 15/115 [illegible] యిల్లు అమ్మబడును. రెండు సంసారములకు అనువుగా వున్నది. మంచినీరు - మంచిగాలి - మంచివసతిగల గృహము.

—తూపిలి లచ్చారెడ్డి,
పేదూరుపోస్టు - (నెల్లూరు తా॥)

## అబోతుయొద్దు ఏలం!

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, [illegible] గ్రామపంచాయతీ తాలూకు అబోతుయొద్దును 20-9-60 తేదీ పగలు 10 గం॥కు పదరు ఆఫీసువద్ద వేలములో విక్రయించబడును.

—ఆర్. వి. జి. కృష్ణారెడ్డి,
అధ్యక్షులు.

## పిటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - బుతుశూలలు - బుతుబద్ధము - నడుమునొప్పి - నిద్రలేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50
12 ,, ,, 4-50

సి. ఆర్. గోపాల్,
ట్రంకురోడ్డు—నెల్లూరు

## శిశుపోషణ దాది కావలయును

రాపూరు తా॥ కలిచేడు గ్రామములోని "మాదిగ ఇనాం మైకామైన్సు" వద్ద "శిశుపోషణశాల" (CRECHE)కు ఒక దాది (AYAH) కావలెను. "అగ్జిలరీ నర్సు" సర్టిఫికేటు పొందిన అభ్యర్థులచే దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రభుత్వ స్కేలుప్రకారం జీతంఇవ్వబడును. దరఖాస్తులు వెంటనే యీక్రింద సమాను పరచిన అడ్రసుకు పంపవలయును.

మేనేజరు,
మాదిగ ఇనాం మైకామైన్సు - కలిచేడు
రాపూరు తా॥ - నెల్లూరుజిల్లా.


## కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 59 of 1960.

[illegible] — వాది.
[illegible] రెడ్డి [illegible]
—ప్రతివాది.

[illegible] 6-10-60 తేదీ పగలు 10 గం॥కు [illegible]

—బి. రామమూర్తి - వాదిఅడ్వకేటు.



## రైలునుండి కాలంగిలో దూకి ప్రాణంకోల్పోయిన స్త్రీ

3 తేది మధ్యాహ్నం మద్రాసు పోతుండిన జనతా ఎక్స్ ప్రెస్ సూళ్లూరు పేటస్టేషన్ వదలి, కాళంగినది బ్రిడ్జిమీద ప్రయాణం చేస్తు వుండగా, ఒక కంపార్టుమెంటులోని స్త్రీ నదిలో దూకిందని, అది చూచిన ఆ కంపార్టుమెంటులోని రైల్వేవుద్యోగి ఒకరు రైలు లాగాడని, రైలు వెనుకకు సూళ్లూరుపేట స్టేషను కుపోయి ఆగిందని, ఆ స్త్రీ దూకిన కంపార్టుమెంటులో ఆమె 8 సంవత్సరాల కుమార్తె వుండిందని, ఆ బిడ్డను పోలీస్, ప్లాట్ ఫారం హోటల్ మేనేజర్ రక్షణక్రింద వుంచి, యితరుల సహాయంతో కాళంగిలో ఆ స్త్రీకొరకు అన్వేషణ సాగించారని తెలుస్తున్నది.

ఆమె శవం 5 తేది సాయంకాలానికిగాని దొరకలేదు. రైల్వేపోలీస్ ఆమె శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం సూళ్లూరుపేట ఆస్పత్రికి పంపింది. ఆమె ఒంటిమీదవున్న నగలను పోలీస్ స్వాధీనం చేసుకున్నది. ఆమె వద్ద కొంగుడు కటక్ — బెంగుళూరు రైలు టిక్కెట్లు రెండు వుండినట్లు తెలుస్తున్నది. ఆమె బంధువులెవరూ యిప్పటికి రాలేదు.

ఆబిడ్డ తన పేరు వసంత అని, ఏ టి లో చూచిన తన తల్లి పేరు రత్నమ్మ అని, తండ్రి పేరు నారాయణస్వామి అయ్యర్ అని, అతను రత్నాపురంలో ఒక స్టోరకంపెనీలో పని చేస్తున్నాడని, తాను — తనతల్లి రత్నాపురం నుండి వస్తున్నట్లు తాము బెంగుళూరు సమీపంలోని చెన్నపట్నం పోతున్నామని, అచ్చట తన పినతండ్రి పినతల్లివున్నట్లు చెప్తున్నది.

## బేడలు, అర్ధణాలరద్దు

### అక్టోబరు 1 తేది నుండి

అక్టోబరు 1 తేది నుండి తెల్ల బేడలు, తెల్ల అర్ధణాలు చెల్లవు. అయితే 1961 మార్చి 31 తేదివరకు రిజర్వుబ్యాంకు, స్టేట్ బ్యాంకు, సబ్ ట్రెజరీలు, రైల్వే స్టేషన్లు, పోస్టాఫీసులలో మాత్రం చెల్లుతవి.

నయాపైసలను పూర్తిగా చెలామణికి తీసుకరావడంలో యిదొక మెట్టు. ఇదివరకే పచ్చ అణాలు, బేడలు, అర్ధణాలు రద్దుచేయబడి చెలామణిలో లేకుండా పోయినవి. ఇక పాతనాణాలైన తెల్ల అణాలు, కాలణాలు మాత్రమే చలామణిలో వుంటవి.

వసంత యింకా ప్లాట్ ఫారం హోటల్ మేనేజరు రక్షణలోనే వున్నది.

* * *

తడలో జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవం గత 26 తేది జరిగింది. దీని స్థాపనకు పరిషత్తు కోరిన 5 వేలలో 2 వేల రూపాయలను యీ సంవత్సరం చెల్లించారు. పేదవారైనా, వీరు మిడిలిస్కూలును స్థాపించుకోవడం అభినందనీయం. ఇచ్చట ఒక వైద్యశాల నెలకొల్పడంగూడా అత్యంత వసరం.

* * *



ఆఫీసులో ఇంట్లో

గత 29 తేది సాయంకాలం 8 గంటల కావుడుపారాయిగల రెండు టిన్నులతో, మద్రాసు ప్రయాణానికి కోటపోలూరు రోడ్డువద్ద ట్రంకురోడ్డులో సిద్ధంగావుండిన యిద్దరు వ్యక్తులను సూళ్లూరుపేట పోలీస్ అరెస్టు చేసి, మంగళగిరి కోర్టుకు హాజరు పెట్టింది.

* * *

1 తేది మధ్యాహ్నంనుండి కాచుకొని వుండిన చుట్టుప్రక్క గ్రామాల రైతాంగం పోయినతర్వాత, ఆరాత్రి 8 గంటలకువచ్చిన రివిన్యూబోర్డుసభ్యుడు శ్రీ అనంతరామన్ కు సూళ్లూరుపేట పంచాయతీఅధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డి, తాలూకా దుర్భిక్షపరిస్థితులను వివరిస్తూ, ఒక నివేదిక సమర్పించారు. ఫిర్కాకొక పోలీస్యుండిపో పెట్టాలని; శిస్తు, బుణాల నిర్బంధవసూళ్లు మానాలని; శిధిలాలైన మరమ్మత్తు చేసినయెడల 16 గ్రామాలకు పుష్కలంగా నీరు సరఫరా కాగలదని యెంతో కాలంగా మొరపెట్టుకుంటున్నా, దాని పరిస్థితి యెత్తుకోకుండా, సూళ్లూరు చెరువును 10 వేల ఖర్చుతో మరమ్మత్తు చేయడం నిరుపయోగమని రామకృష్ణారెడ్డిగారు ఆ నివేదికలో వివరించారు.

—యాగంటి రామలింగం

## ఇందుకూరుపేట పంచాయతీ

ఇందుకూరు పేట పంచాయతీలో కాంగ్రెస్ల అధ్యక్ష్యంక్రింద ప్రజాస్వామ్యం అరుకాళ్లతో నడుస్తున్నది! ఇంటిపన్ను 3 అణాలనుండి 6 అణాలకు పెంచాలన్న కమ్యూనిస్టుల అధికారతీర్మానానికి వ్యతిరేకంగా, తనఅభిప్రాయాన్ని మినిట్సుపుస్తకంలో నమోదు చేయనివ్వవలసిందిగా శ్రీ కొన్నఅగడ్డ రామారావు ఎంత కోరినా, అలాంటిఅధికారం సభ్యునికిలేదని వాదిస్తాడట పంచాయతీపాలనలో పండితుడైన ఆ అధ్యక్షుడు. జిల్లాపంచాయతీ ఆఫీసరు గారూ! అదేమిటో విచారిస్తారా?

మినిట్సుపుస్తకంలో వ్యతిరేకాభిప్రాయం వ్రాయనివ్వనంతమాత్రాన, పన్ను పెంపకం విషయంలో రామారావుగారి వైఖరేమిటో ప్రజలకు తెలియకుండా పోదుగదా!

—టి. వి.

## ఒక రైతు ఆవేదన

నెల్లూరు తాలూకా కోదూరురోడ్డు—సైఫాను రోడ్డు మధ్యవుండే ఒకగ్రామ రైతు యిలా ఆవేదన వెళ్ళబుస్తాడు—

"నారాయణ రెడ్డి పేట యాగర్లవద్ద కొత్తగాను పెద్దలదాటికి, క్రిందిగ్రామాల రైతులు నిర్వాసితులు కాకున్నారు. ఈ పెద్దలు, వచ్చినీరంతా దర్జాగ్యంగా తమకాలువను మరలించుకుంటూ, తక్కువవారికి ఒక్కచుక్క దక్క నివ్వరు. ఒక్కగ్రామంవారికోసం తక్కిన అన్నిగ్రామాల రైతులు శాశ్వతంగా బాధపడవలసిందేనా? ఎవరవరిదామాషాప్రకారం న్యాయంగా పరిశీలించేసి పి. డబ్ల్యు. డి. అధికారులేదా?"

ఈ రైతు ఆవేదనలో ఎంతవరకు యదార్థమున్నదో విచారించి, అధికారులు సత్వరమే...

# పంచాంగం

### వర్షం

సెప్టెంబరు 13 తేదినుండి వర్షారంభమై 16 తేదినుండి భూవ్యాప్తి జలపూరిత వృష్టిగా వర్షములు కురియును.

### ఉత్తర కార్తె

సెప్టెంబరు 13 తేదీ పగలు గం. 10—45 ని. లకు ఉత్తర కార్తె వృశ్చిక జలరాశిలో ప్రవేశం. ఈ కార్తె 2 పాదంనుండి పర్యవసమగ్ర వర్షములు కురియుంటూ కొన్నిచోట్ల విపరీతవర్షములు కురియును.

### సెప్టెంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 10 శని | పంచమి | మ | 1—40 గం.వ. |
| 11 ఆది | షష్ఠి | మ | 2—30 గం.వ. |
| 12 సోమ | సప్తమి | మ | 3—47 గం.వ. |
| 13 మంగళ | అష్టమి | సా | 5—17 గం.వ. |
| 14 బుధ | నవమి | రా | 7—3 గం.వ. |
| 15 గురు | దశమి | రా | 8—52 గం.వ. |
| 16 శుక్ర | ఏకాదశి | రా | 10—42 గం.వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

సీటికంపకం విషయంలో న్యాయంజరిగేటట్లు చూడవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారిని కోరుతున్నాము.

## జువ్వలదిన్నె పంచాయతీ

మా పరిసర గ్రామాలైన ముంగమూరు గ్రామ సౌభాగ్యకార్యాలు, అన్నగారిపాలెం, వెంకటేశపాలెం. పంచాయతీలు గ్రామాభివృద్ధి కార్యాల ఆమోదంకొరకు నిరంతరం చేస్తున్నకృషిని చూస్తుంటే కండ్లు పులుస్తున్నది. కాని ఏంలాభం? మా అధ్యక్షుడు అసలు ఎప్పుడూ వూళ్లో లేవుండడు. వారికొరకొచ్చేప్లానుకుసిబ్బంది ఎక్కడూవచ్చినదారికట్ట వలసి వస్తున్నది. ఈ కౌంసిలోజిలలోగూడా ఒక్కపని తలపెట్టలేదు. అది మా గ్రామ ప్రజల దురదృష్టం. ఇక్కడివారిని చూసైనా మా ప్రెసిడెంటుకు చురుకుదనము, గ్రామ సేవాసక్తి కల్గితే సంతోషిస్తాము

—ఒక 'X'

## అనంతసాగరం అంబర్ చరఖా పరిశ్రమ

అంబరు చరఖామీద నూలు వడుకుటలో శిక్షణపొందిన 30 మంది మహిళలకు గత 28 తేది 30 రాట్నములు పంచబడి, వడుకుటలో పోటీలు నిర్వహించబడి, ఆనాటి సాయంకాలం, జిల్లా సమితి వుపాధ్యక్షుడు శ్రీ పాశ్చమతిమాయుడు అధ్యక్షతన సభ, బహుమతి ప్రదానం జరిగినవి. పోటీలో గెలుపొందిన వల్లూరిలో ప్రథమ బహుమతి సంపాదించిన మహిళ 3 గంటలలో 30 నెంబరు నూలు 3½ చిలపల వడికినది. బి. డి. ఓ. శ్రీ జి. వి. రామేశ్వరరావు, శరశ్రీ...

—8 12 వ పేజీలో


## శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్

**23-9-60** తేదిన నెల్లూరునుండి బయలుదేరును

10 రోజులు మైసూరు, పుట్టపర్తి, బెంగుళూరు యాత్ర - శ్రీ సాయిబాబా జనుపు నవరాత్రుల పూజలు - దశరావేడుకలు సందర్శించవచ్చును.

భోజనంతోసహా రైల్వేటికెట్టు రు. 65/- లు. 25 రోజులు సంపూర్ణ దక్షిణదేశ, కన్యాకుమారియాత్ర భోజనంతోసహా రైల్వేటికెట్టు రు. 130/- లు. 35 రోజులు మైసూరు, రామేశ్వరయాత్రకు రు. 175/-లు. సీటు 1-కి రు. 25/-లు పంపిన రిజర్వు చేయబడును.

వివరములకు:- శ్రీ రంగనాథ యాత్రా సర్వీస్, 21/352 దాడివారివీధి—నెల్లూరు.

## దీర్ఘరోగ వైద్యసలహా

క్షయ, పాతిమ, రక్తపోటు, బొల్లి, మూర్ఛ, కడుపునొప్పులు, తలనొప్పులు, మధుమేహము, భోకటాలు, కాళ్ళపనలు, కనుగ్లు, మట్టుకడుపునొప్పి, తెల్లబట్ట. అసిద్ధి అగిపోవుట, చెవుడు, జలోదరము, నరములకు సంబంధించిన అన్ని వ్యాధులు, చుండు, బట్టతల, పాండువు, నిద్రలేకపోవుట, గజ్జేరియా, ఉబ్బాయి, కామెర్లు, మలబద్దము, అజీర్ణవ్యాధులు, క్షీణవాతము, కంటిజబ్బులు, పిచ్చి, వుబ్బసం, సంతానములేకపోవుట, నపుంసకత్వము, (ఏ వయస్సులో వచ్చినా). పురుష అవయవములకు సంబంధించు అన్ని వ్యాధులు పూర్తిగా నిర్మూలింపబడును.

మల్లలు, అపస్మాటి, కంటిశుక్లము, టాన్సిల్స్, గుండెజబ్బులు, కంతులు, వరిబీజములు, మొలలనుండి ఆపరేషను లేకుండా నయము చేయబడును. మద్రాసు - రాయవెల్లూరు మొదలగు పెద్దపట్టణములందు నయముగాని ఏ మొండి వ్యాధులైనా పూర్తిగా నిర్మూలింపబడును.

ప్రతి నెల 1, 2, 16, 17 తేదీలలో నెల్లూరు ట్రంకురోడ్డులోని "హోటల్—అజంతా"లో మా సలహా పొందండి.

—డాక్టరు జి. రాధాకృష్ణమూర్తి, (డిప్లొమా ఇన్ స్పెషలిస్టు)

# గూడూరు వార్తలు

*** మా విలేఖరి ***

## బాపట్లవాసి హత్య: ఒకరి అరెస్టు

జూలై 27 తేది నాయుడుపేట తాలూకా మంగళంపాడు సమీపంలో కనుగొనబడిన, బాపట్లవాసి, పండి ఎరువు వ్యాపారస్థుడు ఎదనపల్లి నారాయణ హత్యకు సంబంధించి, అనుమానింపబడి, పరారీలోవుండిన యిద్దరిలో ముఖ్యుడు అనువ్యక్తి తిరువళ్ళూరులో అరెస్టు చేయబడి, వెంకటగిరి సబ్ మేజస్ట్రేటు గారిచే రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

సదరు ముద్దాయిని గూడూరు సబ్ మేజస్ట్రేటు కోర్టులో, క్రి. ప్రొ. కో. 164 సెక్షను క్రింద స్టేట్ మెంటుకొరకు గత 29 తేది హాజరుపెట్టగా, అతను తనకు యీ నేరమును గూర్చి ఏమీ తెలియదని, నారాయణమాత్రం తనకు తెలుసునని, పోలీసు తనను అనుమానం మీద అరెస్టుచేసిందని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ హత్యకు సంబంధించి అనుమానితులలో రెండవవ్యక్తిగా పేర్కొనబడే ముద్దాయి సోదరుడు యింకా పరారీలో వున్నట్లు తెలుస్తున్నది.

## మైకా మజ్దూర్ సంఘం

భారతీయ మైకా మజ్దూర్ సంఘ సర్వసభ్య సమావేశం గత 28 తేది సంఘ అధ్యక్షుడు శ్రీ యస్. సీతారాం అధ్యక్షతన జరిగింది.

గూడూరు కార్మికవాడలలో చౌకధరల డిపోలు ప్రారంభించవలసిందని; ప్రభుత్వం ఎక్కువ వేతనములు నిర్ణయించడంతో కొన్ని కంపెనీలు పనివారిని నిలిపివేయడంతో ఏర్పడిన నిరుద్యోగసమస్యను, తిరుగా వారిని చేర్చుకోవడంతో పరిష్కరించవలసిందని ప్రభుత్వాన్ని, పెద్దకంపెనీలవారిని కోరుతూ; మైకా కార్మిక సంక్షేమ నిధులలో కొంతభాగాన్ని ఫ్యాక్టరీ కార్మికుల సంక్షేమానికికూడా ఖర్చుపెట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ; పారిశ్రామిక కేంద్రమైన గూడూరుకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీమును వర్తింపజేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు గావించబడింది.

సభలో ఉపాధ్యక్షుడు శ్రీ బి. రామమూర్తి, కార్యదర్శి శ్రీ కమ్మిటి వెంకట సుబ్బయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

## వీడ్కోలు

గూడూరు హైస్కూలు టీచరు శ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యం ఎం. ఏ., బి. ఇడి. గారు కావలి బహుళార్థ పాఠశాలకు ప్రమోషనుమీద బదిలీ అయిన సందర్భంలో ఉపాధ్యాయ సమితి వారికి ఘనంగా వీడ్కోలు సత్కారం జరిపింది. సభకు అధ్యక్షత వహించిన హెడ్మాస్టరు శ్రీ సూరం శంకరయ్య గారు మాట్లాడుతూ, అన్ని కార్యరంగాలలో తమకు కుడిభుజంగా వుండిన మిత్రుడు శ్రీ సుబ్రహ్మణ్యానికి వీడ్కోలిచ్చి సాగనంపడం విచారకరమే అయినా, వారి అభివృద్ధి కాముకులకిది నిజంగా మహోత్సవమే నన్నారు.

శ్రీయుతులు డి. రామకృష్ణయ్య, విద్వాన్ కొండమాచార్యులు, కె. సి. జయచంద్రశాస్త్రి, ఓరుగంటి గంగాధరరావు, పసుపూరు సీతారామయ్య, టి. సుబ్బయ్య, యస్. వెంకయ్య, జనాబ్ సిలార్ సాహెబు గారలు శ్రీ సుబ్రహ్మణ్యంగారి సేవాశక్తినీ, బోధనాశక్తినీ, విద్యార్థుల ఎడ వారి అనురక్తినీ, వారి సహజ మధురసూక్తినీ శ్లాఘా ప్రశంసించారు.

## స్వతంత్రపార్టీ

శ్రీ దూరంరెడ్డి రమణారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన గూడూరు పట్టణ స్వతంత్రపార్టీ సమావేశంలో, నెల్లూరుజిల్లాను క్షామ ప్రాంతంక్రింద ప్రకటించి, సహాయ కార్యక్రమాలు అమలు జరుపవలసిందిగా కోరుతూ తీర్మానించబడింది. సెప్టంబరు 9 తేది ద్రవ్యోల్బణ నిరసనదినం జరుపుటకుకూడా నిర్ణయించబడింది.

## నరహరిరెడ్డి పేరుతో గ్రంధాలయము, పార్కు

స్వర్గీయ ఏమగ నరహరిరెడ్డిగారి స్మృతి చిహ్నంగా, అమెరికాలోని మిత్రరాజ్య సమితి కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సోదరుడు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారు 7 వేల రూపాయల విరాళంతో మార్కెట్ సమీపంలో ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పుటకు; మరొక సోదరుడు శ్రీ అనంతపద్మనాభరెడ్డిగారిచ్చిన రూ. 2,300 ల విరాళంతో ధర్మరాజులస్వామి ఆలయ సమీపంలో పిల్లలపార్కు స్థాపనకు నిర్ణయిస్తూ, పై యిరువురు దాతలకు కృతజ్ఞత వెల్లడిస్తూ, గత 31 తేది ఛైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

6-4-60 తేది మిడిలిస్కూలు హెడ్మాస్టరు సర్వీసును కర్నూలు మునిసిపాలిటీకి మార్చుతూ చేయబడిన తీర్మానాన్ని బలపరుస్తూ; మునిసిపల్ ఉద్యోగుల పిల్లలకు పై ఫారములలోకూడా జీతములు లేకుండా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కూడా తీర్మానములు గావించబడినవి.

## వెంకటగిరిలో కుష్టు నివారణ కేంద్రం

నెల్లూరు జిల్లాలో ప్రప్రథమంగా కుష్టు నివారణ కేంద్రం వెంకటగిరిలో స్థాపించబడింది. శ్రీ హమీద్ మొహిద్దీన్‌ను డాక్టరుగా నియమించారని, మరికొంత సిబ్బంది కూడా నియామకమై చార్జికూడా తీసుకొని ప్రస్తుతం ఒక చిన్నయింటిలో కేంద్రం ప్రారంభించారని, టవును బయట యీ కేంద్రానికి స్థలాన్వేషణ జరుగుతున్నదని తెలుస్తున్నది.

## సారస్వత సంఘం

కరిపర్తి హయ్యర్ సెకండరీ పాఠశాల సారస్వత సంఘ ప్రారంభోత్సవము, పాత విద్యార్థి సంఘ అధ్యక్షులు, ప్రముఖ మైకా వ్యాపారి శ్రీ సి. వి. కృష్ణయ్య గారిచే 1 తేది జరుపబడింది. మునిసిపల్ కమీషనర్, కవి శ్రీ శేషేంద్రశర్మ గారు సాహిత్య సేవను గూర్చి ఉపన్యసించిరి. హెడ్మాస్టరు శ్రీ సూరం శంకరయ్య అహూతులకు స్వాగత మివ్వగా, విద్యార్థి నాయకుడు శ్రీ పి. సనత్కుమార రెడ్డి వందనసమర్పణం చేశారు.

## శ్రీ యం. టి. రాజు

రవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ యం. టి. రాజు, రాయలసీమ క్షామప్రాంతాలలో పర్యటించి, 6 తేది గూడూరు విచ్చేశారు. పత్రికావిలేఖరులు వారిని కలుసుకొని స్థానిక క్షామ పరిస్థితులు వివరించారు. వాటిని ప్రభుత్వదృష్టికి దెచ్చి తగినసహాయం అందించ గలమని వారు సమాధానం చెప్పారు.

—

# స్వీకారము

## వైద్యశ్రీ

ఇది ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి పక్షమున వెలువడిన వైజ్ఞానిక సంపుటి. మండలి కార్యదర్శి వైద్య శ్రీ ప్రకాశచంద్ర శతపథిగారి సంపాదకత్వాన, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కేటివరకు జరిపినకృషి వివరాలతోపాటు, ఆయుర్వేద వైద్యశాస్త్ర ప్రాశస్త్యమును చాటేరచనలు, ఉద్బోధనలతో యీ సంచిక వెలువరించబడింది. పఠించదగిన, ప్రశంసించదగిన ప్రయత్నం యిది.

270 పుటలు, వెల రు. 3-0-0 లు.

ప్రచురణకర్తలు: ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మండలి, గూడపల్లివారివీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

## పరిశ్రమ

మాసపత్రిక. సంపాదకుడు: శ్రీ మాచర్ల జగన్నాథం. వరంగల్ నుంచి వెలువడుతున్నది. ఈ పత్రిక ఆశయం పరిశ్రమల అభివృద్ధి అయినప్పటికీ, సాహిత్య, రాజకీయ రచనలకుకూడ ప్రాధాన్యంవుంది.

సంవత్సర చందా రు. 10 లు.

## ఆంధ్రవాణి

జాతీయవారపత్రిక, సంపాదకుడు: శ్రీ ఆర్. వి. రామారావు. హైదరాబాద్ నగరం, కాచిగూడరోడ్ నుండి వెలువడుతున్నది. సోషలిస్టు దృక్పథాన్ని బలపరచడం యీ పత్రిక ఆశయంగా కనబడుతుంది.

సంవత్సర చందా: రు. 10 లు, విడిప్రతి 15 నయాపైసలు.

—

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 152 of 1960.

Madras City Civil Court File O. S. No. 86 of 1957.

మిసర్సు వెంకటేష్ ట్రేడింగ్ కార్పొరేషన్, గోడవున్ స్ట్రీటు - మద్రాసు —పిటీషనర్లు.

ఎల్. రాజేంద్రసింగ్ (4-వ జామీనుదారు) —రెస్పాండెంటు.

ఎల్. రాజేంద్రసింగ్ కు నోటీసు:-

యీ నెంబరున రెస్పాండెంటు జామీను యిచ్చివుండిన చరాస్థిని కోర్టు యేలము తేది అను 14-9-59 తేదినాడు యీ కోర్టుఅమీనా గారు యేలము జరుపుటకుగాను సదరు తేదిన కోర్టుఅమీనాగారివద్ద సదరుచరాస్థిని రెస్పాండెంటు హాజరుపర్చక తప్పిపోయినందున రెస్పాండెంటును అరెస్టు చేయించి యీ డిక్రీ బాకీతాలూకు మొత్తమును రెస్పాండెంటువల్ల వసూలుచేయించి పిటీషనర్లకు యిప్పించవలసినదిగా పిటీషనర్లు యీ నెంబరు వారంటు దరఖాస్తును దాఖలు చేసుకొనివున్నారు. రెస్పాండెంటుకు నోటీసునిమిత్తం 6.10.60 తేదికి వాయిదా వేయబడియున్నది. గనుక రెస్పాండెంటుకు ఆక్షేపణవున్నయెడల సదరు తేది పగలు 11 గం॥కు యీ కోర్టుకు హాజరై తెలుపుకోవలెయును.

—కానరల రామారావు,
పిటీషనర్ల అడ్వకేటు.

పిఠాపురం శర్మ గారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో - తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా.

నెర్విటాల్
నరములబలహీనతకు - రక్తపుపోటుకు
బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల ధర్మసంపుటిచే తయారుచేయబడినది. దెబ్బతిన్న నరముల బలహీనతనైనను హరించి చక్కని దేహారోగ్యమొసంగును. నిస్త్రాణ, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లు తీపు, తలతిరుగుట, పాలుమారిక, కాళ్ళు చేతుల మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, పరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యింతకు మించిన ఔషధము మరొకటి లేదు.
8 ఔ॥ సీసా 6-75 న. పై.
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ.
బ్రాంచి: రాజవీధి—నెల్లూరు
గూడూరుబ్రాంచి:- జాగర్లపల్లి మెడికల్ స్టోర్సు

పండిత
డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు.

పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రతించండి.
వైద్య విశారద — కవిరాజ్:
కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాత స్పెషలిస్టు
కాకర్లవారివీధి — నెల్లూరు

## బాపట్ల డి. ము. కోర్టులో

O. S. 209 of 58. E. P. 682 of 59.

గారుమంచి అంకమ్మ —డిక్రీహోల్డరు.

మన్నవ రాఘవులు భార్య పిచ్చమ్మ —జడ్జిమెంటు డెటరు.

యీ నెంబరులో వాది మీ తాలూకు స్థిరాస్తిని వేలము వేయించవలెనని కోరగా మీ ఆక్షేపణల నిమిత్తం 24-9-60 తేదీకి వాయిదా వేయబడినది. అనాడు మీకుగల ఆక్షేపణలు పై కోర్టువారితో మనవిచేసుకోవలెయును.

—బెండపూడి నారాయణరావు,
డి. హో. అడ్వకేటు.

## అమలాపురం డి. ము. కోర్టులో

S. C. No. 270 of 1960.

కురపాల సుబ్బన్నగారు —వాది.

(1) పట్టపర్తి సుబ్బారావు కుమారుడు వెంకటరత్నం (2) యీ. వెంకటరత్నం కుమారుడు వెంకటరెడ్డి ... —ప్రతివాదులు.

వాదిపేర ప్రతివాదులు వ్రాయించియిచ్చిన ప్రోనోటు బాకీ గాను చేసిన యీ నెంబరు దావాలో ప్రతివాదుల సమ్మను నిమిత్తము 19-9-60 తేదీకి వాయిదా వేయబడినది. గాన సదరు వాయిదారోజున పగలు 10 గంటలకు పై కోర్టుయందు ప్రతివాదులు హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలెయును.

—కూచిమంచి ప్రకాశం-వాది అడ్వకేటు.

## చౌకచెట్లను అమ్మితే చెల్లదు

★ ★ ★ ★

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయునది ఏమనగా:- నేను, నా కొడుకు కోడూరు గ్రామవాస్తవ్యులు కొంతమంది పున్నా డి గా కందుకూరు తా॥ కోడూరు గ్రామంలో గవర్నమెంటువారికి చెందిన కోడూరుచెరువులో సర్వే నెం. 1235, 1285 లలో చౌకచెట్లను మేము 1956-లో నాటినాము. ఇప్పటివరకు మా ఆధీనంలో యున్నవి. ఈ విషయంలో మామధ్య, గవర్నమెంటువారిమధ్య వ్యవహారం నడుచుచున్నది. అందువల్ల కొంతమంది అనామకులు మా హక్కును త్రోసిపుచ్చి భూమిలో మేము నాటినచెట్లను కొట్టి యితరులకు అమ్మ చూపినట్లు మాకు తెలియుచున్నది. కనుక పై చెట్లకు సంబంధించిన విక్రయ లావాదేవీలు మేముతప్ప ఇతరులు జరిపినయెడల చట్టప్రకారము కొనుటగాని, అమ్ముటగాని చెల్లనేరదు. అట్లుచేసినయెడల దానివల్ల మాకు కలిగే కష్టనష్టములకు బాధ్యులు కాగలరు.

— కె. కృష్ణారెడ్డి,
— సయ్యద్ ఉస్మాన్ సాహెబ్ వగైరా.


చంద్రప్రభ పక్

నెల్లూరు



30 సంవత్సరములుగా నెల్లూరులో అందరి మన్నన పొందుతూ యున్న నిలకడగల

కాఫీ హోటల్



పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

★

డాక్టరు పి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.



సంతృప్తిని సౌందర్యాన్నీ

రెంటినీ ఇవ్వగలరు



గుండాల

వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు — నెల్లూరు


### THE NELLORE HOTELS ASSOCIATION INVITATION

All the hotel proprietors are requested to attend the 2 nd Anniversary function of the Association, which will be held at 4-30 P. M. on 15-9-60 (Thursday) at the upstairs hall of the Nellore Permanent Fund Office Ltd., Achari Street, Nellore.

Shri Sow. Mahaboob Khan Saheb, Chairman, Nellore Municipal Council has kindly consented to preside, and

Shri P.G.S. Mani, A.R.S.H, A.M.H.C.I., M.C.F.A., Proprietor, Mani's Lunch Home Cuddapah will speak on the occasion.

—I. NARAYANAN NAIR,
Secretary.

### FOR FURNITURE SUPPLY
### Tender Notice

Sealed tenders are invited so as to reach the undersigned on or before 5 p. m. on 19-9-60 for the supply of Furniture to the Branch Library at Pamur. The prescribed tender form with the conditions of tender and other particulars can be had from the office of the undersigned on any working day.

(Sd.) N. V. RAMI REDDY
District Central Librarian and Secretary, Local Library Authority, Nellore.

### ప్రకటన

యిందువల్ల యావన్మందికి తెలియజేయునది ఏమనగా:- నెల్లూరు తా॥ పెదచెరుకూరు గ్రామ కాపురస్తుడు చెన్నారెడ్డి కోదండరామిరెడ్డి కొమారుడు వెంకారెడ్డిభార్యయగు లక్ష్మీకాంతమ్మకు 4 సం॥లుగా పిచ్చిబట్టి బుద్ధిస్వాధీనములేకయున్నా తనవిషయములు తను కాపాడుకొనుటకు శక్తిలేకయున్నా యున్నది. యితరులు ఆమెఆస్తిని కాజేయువలయునని దురుద్దేశ్యముతో ఆమెవల్ల వ్రాతలు పుట్టించుకొన్నను అట్టివి యేమియూ చెల్లనేరక పోవుటయే గాక అట్టివారు శివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుచున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

—చెన్నారెడ్డి వెంకారెడ్డి.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 83 of 1960.

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —వాది.

(1) నెల్లం శెట్టి వెంకటసుబ్బయ్య వగైరా —ప్రతివాదులు.

నెల్లూరు టవున్ సంతపేటలోని 10-వవార్డు డోర్ నెం 207/2 రు గల యింటిపన్ను బాకీ కి గా వాది దాఖలు చేసియున్న యీ దావా 1-వ ప్రతివాదికి నోటీసుకుగా 13-9-60 తేదికి వాయిదా వేయబడి యున్నది. ఆరోజు ఉ॥ 10 గం॥కు 1-వ ప్రతివాది పై కోర్టుకు హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలెను.

— మేనకూరు ఆదిశేషారెడ్డి,
వాది అడ్వొకేటు.

# ★ రాష్ట్రంలో క్షామం ★

(ఉపసంపాదకీయం)

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మన కరువు పరిస్థితిని ప్రధాని శ్రీ నెహ్రూగారికి వివరించి, యీ కష్టసమయంలో ఆంధ్రప్రజలను ఆదుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో మంత్రుల పర్యటన

పరిస్థితులను స్వయంగా తెలుసుకునే నిమిత్తం రాష్ట్రమంత్రులు, రెవెన్యూబోర్డు సభ్యులు వివిధజిల్లాలను పర్యటించుచున్నారు. బోర్డుమెంబరు శ్రీ యం. టి. రాజు రాయలసీమ జిల్లాలను పర్యటించారు. ఇతరబోర్డు సభ్యులు శ్రీ ఉస్మానలీ, శ్రీ కె. యస్. అనంతరామన్ కోస్తాజిల్లాలలో పర్యటిస్తున్నారు.

వ్యవసాయశాఖామంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి వాల్గుకోండలపాటు అనంతపురం, కర్నూలు, కడపజిల్లాలను పర్యటించారు. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వారం రోజులు కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, గుంటూరుజిల్లాలలో పర్యటించారు. నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్ జిల్లాలలోగూడ పర్యటిస్తున్నారు. కర్నూలులో దుర్భిక్షపరిస్థితుల నివారణకు రు 8 లక్షలు సహాయమూ; జిల్లా అవసరాలకు 1250 టన్నుల బియ్యం, అడవులలో పశువులను పుచితంగా మేపుకోడానికి అనుమతిస్తూ ప్రభుత్వం సహాయంచేయనున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

## కరువు వ్యవహారాల సంఘం

ఇటీవల కేంద్రప్రభుత్వం నియమించిన పంజాబు వరద వ్యవహారాలసంఘంలాంటిదే ఆంధ్రప్రదేశ్ కుగూడ ఒక "కరువు వ్యవహారాలసంఘాన్ని" యేర్పరచాలని యాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సూచించారు. కరువును శాశ్వతంగా నివారించేందుకు తీసుకునేచర్యల కుపయోగపడచే విదేశీసహాయంలో కొంత భాగాన్ని యీ సంఘానికి యివ్వాలని కోరారు. రాష్ట్రంలో శాశ్వత కరువునివారణకై వెంటనే ఒక దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి, యీ పథకాన్ని తృతీయప్రణాళికలో చేర్చాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

## కరువులో రాజకీయాలు!

అస్థిమిత వాతావరణంలో ఆంధ్రరాజకీయాలు వుంటున్నప్పుడు యీ కరువుకాటకాలు రావడం ఆంధ్రప్రజల దురదృష్టం. పాలకవర్గం, తమదృష్టినీ, శక్తినంతా కరువు నివారణకృషిమీద కేంద్రీకరించి వుండవలసిందిపోయి, పార్టీ రాజకీయాలమీద దృష్టిని మళ్ళిస్తున్నారు. కరువుకూడ ముఠారాజకీయాలకు సాధనంగావడం విచారకరం. గతవారం "ఫార్మర్స్ఫోరమ్" ఆధ్వర్యాన హైదరాబాదులో, శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షతన, ఒక సమావేశం జరిగింది. ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి వగైరా యూనిటీఫ్రంట్ నాయకులు హాజరైనారు. ఎదిరిపక్షం (మంత్రివర్గపక్షం) కూడ శ్రీ పి దశరథరామిరెడ్డి బసలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి వగైరా అధికారవర్గంవారు హాజరయ్యారు. శ్రీ కడప కోటిరెడ్డి అధ్యక్షతన రాయలసీమ కరువునివారణసంఘం ఏర్పడింది. యూనిటీఫ్రంటువారు కరువునివారణకై కేంద్రప్రభుత్వం పదికోట్లు రూపాయలివ్వాలని పట్టుదలచేస్తే, వారికంటే తామ

కూడ తీసిపోమని కాకోలు, 'అధికారపక్ష' సమావేశం ఇరవైకోట్లు రూపాయలివ్వాలని కోర్కెపత్రం, చేశారు. కరువు కాటకాలు, ముఠారాజకీయాలలో చిక్కుకున్నవి. కరువు నివారణకోసం అందరూ ఒక్కత్రాటిమీద నిలబడకపోవడం విచారకరమైన విషయం.

### గవర్నర్ విజ్ఞప్తి

ఈ సంవత్సరం ఆంధ్రకు అగ్నిపరీక్ష వచ్చి పడ్డున్నదనీ, ఈ కరువు పరిస్థితిలో వున్నవారు లేనివారికి సహాయపడాలనీ, దాచిన సరుకులు బయట పెట్టాలనీ, ధనికులు వారంలో ఒకపూట అయినా భోజనమానాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేనసచార్ విజ్ఞప్తిచేశారు. కొందరు బాగా తినగలిగేం దుకువుంచుకొని, మరికొందరు కష్టాలుండటం, సమాజంలో శాంతికి, సమైక్యతకు దోహదకారి కాదని శ్రీ సచార్ అన్నారు.

### శాసనసభలను సమావేశపరచాలి

రాష్ట్రంలో రోజురోజుకూ తీవ్రమౌతున్న కరువు పరిస్థితి చర్చించడానికి, ఉభయశాసనసభలను సమావేశపరచాలని ప్రతిపక్షాలవారు కోరుతున్నారు.

---

## విజయవాడలో రు. 11లక్షల యింట్లపన్నుకు కాలదోషం

విజయవాడలో యీ సంవత్సరం వసూలు కావలసిన ఆస్తిపన్నుల వసూలు యింకా ప్రారంభంకాలేదట. పురపాలకసంఘానికి ఆస్తిపన్నులవల్ల ఏటా రు. 20 లక్షలు ఆదాయం వస్తున్నది. కొన్నిఏండ్లుగా ఆస్తిపన్నుల బకాయీలు ఎక్కువగా వుంటున్నాయి. బిల్లుకలెక్టర్లు నానాశాఖల్లో పనిచేసేపనికి నియోగించబడటంచేత వారు సమయానికి డిమాండు నోటీసులు అందజేయలేకపోయారు. ఇది పన్నుల వసూళ్ళకు అంతరాయమైంది. అందుచేత లేటు పేయర్లు తమ పన్నులను రెండు అర్థసంవత్సరాలకూ కలిపి ఒకేసారి చెల్లించవలసి వస్తున్నది. ఇప్పటివరకు విజయవాడలో కాలదోషంవల్ల 11 లక్షలదాకా పన్నులు మూరిగిపోయినట్లు తెలుస్తున్నది.

---

## కృష్ణాపట్నం రేవు

(ఉపసంపాదకం)

అందుబాటులోనిది. ఈ రేవుగుండా ఇనుపరాయి, మైకా, ధాన్యం వగైరాల ఎగుమతికి అవకాశముండి, ప్రస్తుతం మద్రాసుద్వారా యీ రవాణా జరుగుతున్నందువల్ల రాష్ట్రప్రభుత్వం కోల్పోతున్న రేవుతో ఆదాయాన్ని రాబట్టుకునే అవకాశముంటుంది. అన్నిటికీమించి నెల్లూరుజిల్లా అభివృద్ధికి యీరేవుతో దోహదకారి కాగలదు.

ఈ రేవు నిర్మాణం పూర్తి అయినప్పుడు పెద్ద ఓడలు సైతం నేరుగా రేవుకద్దకు వచ్చే అవకాశముండగలదు. ఇంతటి ముఖ్యమైన ఓడరేవు నిర్మాణం విషయంలో నెల్లూరు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు కొంత శ్రద్ధవహించి, అది త్వరగా పూర్తిగావడమే గాకుండా, యింకా ఎక్కువ అభివృద్ధికి అవకాశాన్ని కల్పించుకోవలసి వున్నది.

—మా. వి.

## ఇదీ లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

సుడాన్లోని రాజ్యంలో పార్లమెంట్ భవనం కిటకిటలాడుతున్నది. తన కిష్టమొచ్చిన పక్షాల ప్రతినిధులూ ఆందులో వచ్చి కూర్చుంటారు; తర్కించేసి, తనకు కావలసిన తీర్మానాలు చేస్తాడు. వోటింగ్, గీటింగ్ కాస్తానై. ఏకగ్రీవంగానే ముగ్గోపాఖ్యానం ముగిసిపోతున్నది. ఇది "పీపిల్స్ డెమోక్రసీ" కాదు గైడెడ్ డెమోక్రసీ అవగా మాగ్గదర్శనం పొందే ప్రజాస్వామ్యం; ఇందులో మార్గదర్శకుడు, స్వామి ముగ్గురూ. ఇదొక పద్ధతి. దీని పర్యవసానం చూడాలి.

♦ ♦ ♦

రష్యా-చైనా వివాదం పెరిగింది; ఇంతే మాత్రాన ద్వైపాక్షిక సంబంధాలు తెగివేయని ఎవ్వరూ అనుకోరాదు. కాని వివాదం ఎక్కడవరుకున్నదని గమనార్హం. చైనానుంచి రష్యా పాంకేతిక నిపుణులు, వారిబృంది చాలమంది తిరిగి వెళ్లిపోయారు. యుగోస్లావియా విలేఖరి పెకింగ్ నుంచి ఈ వార్తను తెలియ చేస్తూ ఇట్లనెను: 'కాంట్రాక్టు కాలం ఏపో యింది గనక రష్యనులు వెళ్ళిపోతున్నారని చైనావారంటున్నారు. కాని పెకింగ్ వర్గంలో అధికార వర్గాలతో అనేక విధాలుగా దీనిమీద వ్యాఖ్యలు వెల్లడుతున్నవి.'

ఆదట్లావుండగా 'ఇజ్వెస్టియా' లో (మాస్కో) ఇట్లనిరి: "కొందరు వామపక్షీయులు, 'పదజాల ప్రకాండులు' కొన్ని (పెద్దలు) వాక్యాలను సేకరించి, ఒక్కొక్కరి వాటిని కొంచెం పెనకామాముందుకు త్రిప్పి సామ్రాజ్యవాద యుద్ధాలు తప్పనిసరిపుని పాడిందేపాటగా అనుస్తూన్నారు. రష్యన్ల ప్రతిపాదనయైన పనాతీవనం కాపిటలిస్టులకు అమ్ముకుపోవడం అని మాస్కులు, వితండవాదులు మాత్రమే ఆరోపించగలరు." ఇది తమమీద విసుగుదు అని గ్రహించిన చైనా పేత్తలం వెంటనే సమాధానమిచ్చారు. చైనా పుశ్రధాని నిష్ఠూచక గట్టిగానే జవాబు చెప్పేశాడు: "నిజమైన మార్క్స్ – లెనిన్ అనుయాయులం మేము; సిద్ధాంతాలను మార్చే వేటి అవకాశవాదులు, వారిని అనుసరించే వారు కేవలం తప్పుత్రోవలోనడుస్తున్నారు."

అనగా రష్యా పాలకవర్గపు నిఘంటువులో చైనా వామపక్షుల విరిందవాదులు, చైనా పాలకవర్గపు నిఘంటువులో రష్యా నేతలు అవకాశవాదులు. ఇట్లా పడుస్తున్నదీ కథ.

♦ ♦ ♦

అరేబియాలో ఎప్పుడూ ఏదో ఒక అల్లరి వుంటూనే వుంటుంది. జోర్డాన్ ప్రధానమంత్రి ఆరబ్ సమాఖ్య (యూఏపీ–సిరియా) నేతలకు యిప్పుడు కానందమని ఆరోపించి వారే రుపించిందిహారని జోర్డాన్ పాలకవర్గం ఆరోపించింది. 'కాదు, కాదు, కింగ్ హుస్సేన్, నువ్వే వానిని చంపించి ఆరబ్ సమాఖ్య నేతలపై నింద మోపుతున్నావు' అని సమాఖ్య నాయకులన్నారు.

ఆరబ్ సమాఖ్య – జోర్డాన్ – ఇరాక్ సీమల 'దాయాదిపోరు' ఆరబ్ సీమ అభివృద్ధికి అపాయకరం. యూదులపై పిరికిగల ఈర్ష్యే వలన ఈ ముస్లిం రాజ్యాలు రాల పట్టడం లేదు. పైగా పరస్పరం చచ్చే విరోధాలు.

అరేబియాకు విమోచన దారి లేనట్లుంది మిస్టారూ?

## క్రిటిక్

(3వ పేజీతరువాయి)

జేసి, ఓ పబ్లిక్ ఖరీదేసి, వారి వ్యక్తిత్వాన్ని దళ్ళు తీయ సం ప్రయత్నించాడు. బాదమున హేరుబ్బంగా ఎదిరించడం లేదా అంగీకరించడం, కమ్యూనిష్టుల మనస్తత్వమే కాదు. అధికారంలోవున్న వారివాదాన్ని ఎవరైనా అంగీకరించకపోతేవారి, అట్టివారిని భ్రష్టుపట్టిస్తారు. వ్యక్తిహనన ప్రారంభిస్తారు. దీనికే వ్యక్తిత్వాన్ని విధ్వంసం చేయడమంటారు. అంగ్లంలో 'క్యారక్టర్ అసాసినేషన్' అంటారు.

కామ్రేడ్ కాకేశ్వరరావు జారీచేసిన పర్యుషర్ లో డాంగే ఒక విలువపురుషుడనీ, అతనిలో అందమైన విదేశ వనితతో సంబంధాలున్నవనీ, కమ్యూనిష్టు సుశీలకైనా మాస్కోకు వ్యతిరేకంగావున్న టిటో తో సంబంధమున్నదనీ, పార్టీ తనిమాద విదేశాలకు వెళ్ళినప్పుడు అంతర్జాతీయ సి. ఐ. డి. లతో సంబంధంకలదని ఆదిగాగల ఆరోపణలుండిన పట.

కాని ఆతర్వాత అందరూ భాయిభాయి అనుకున్నారు. మరలా డాంగేను మహాపాయకుడుగా కొంతకాలం పూరేగించారు. ఇంతలో చైనా దురాక్రమణ వ్యవహారంలో మన కమ్యూనిష్టుపార్టీలో ముఠాపోరాటం ప్రారంభమైంది. అందులో డాంగే ఒకవర్గానికి నాయకత్వం వహించారు. భారతకమ్యూనిష్టుపార్టీలోని చైనాతొత్తునికి, డాంగేను ఎదుర్కోవడం చాలకష్టంగా వుండినది. కాని అందవ్ బ్యాంకు ఖాతావ్యవహారం, అతని వ్యతిరేకవర్గానికి మంచిసాకు దొరికివట్లయింది. అపవిత్రవ్యవహారాన్ని పార్టీలోని అతని వ్యతిరేకవర్గమే బయటపెట్టిందని ఒక పుకారు గూడ వున్నది. అందవ్ బ్యాంకు ఖాతావ్యవహారం డాంగేను భ్రష్టుపట్టించడానికే గాదు, యిదిఅపలు కమ్యూనిష్టుపార్టీ నిజస్వరూపాన్నే లోకానికి వెల్లడిచేసేస్తుంది. ఈ వ్యవహారాన్ని మనిపూని రూఢిచేసుకోవడానికి ఢిల్లీలోని కేంద్ర కమ్యూనిష్టుపార్టీ కార్యాలయం తంటాలుపడుతున్నది. ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ కు యీ విషయం యెవరు పట్టిచ్చారా అనే సుమాంసతో, పార్టీలో కుమ్ములుమ్ములం చెలరేగినది.

ఈ వ్యవహారం కేవలం కామ్రేడ్ డాంగే వ్యక్తిగత విషయమేగాదు. చాలకాలంగా కమ్యూనిష్టుపార్టీకి సంబంధించివున్న రహస్యానికి తూట్లుపడినవి. డాంగేకు లావాదేవి వుండేది–అందవ్ లోని 'నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకు'తో, 1944 సంll నుండి యీ బ్యాంకుకు జర్మన్లొవేకియా, హంగరీ మొదలైన కమ్యూనిష్టు దేశాలనుండి ధనం ప్రవహిస్తూ వచ్చింది. ఏ బ్యాంకులో డాంగే పేర నిల్వవున్న మొత్తంగాకుండా, యిప్పటి వరకు 27 లక్షలు డాంగే ఖాతాన ఖర్చయిందని తెలుస్తున్నది. ఇంత మొత్తం కమ్యూనిస్టుపార్టీ దేనికి ఖర్చు చేసిందప్రశ్నకు భారతకమ్యూనిష్టుపార్టీ సమాధానం యివ్వకేపోతున్నది. డాంగే నెలవరి యిటీఖర్చు రు 1000 లకు తక్కువగా వుండదనీ, ఢిల్లీ ఆఫీసుకోడ్డుగా డాంగే వుంటున్న నెం 1 హు యిటీలో ఎయిర్ కండిషనర్ వేసిన్ మాదవున్న పెండిసాధనాలకే లేంలోలది రూపాయల ఖరీదుచేస్తాయనీ, డాంగే వ్యంతికారం – డేలస్వాడ్జి కానుకనీ, అయన విలాసజీవితం, బూర్జువాఅలవాట్లు, వ్యక్తిత్వ హననదాస్తే, డాంగేను ఒక పెద్ద బూర్జువా అనుకోవలసిందేనని, కమ్యూనిష్టులే ప్రచారం చేయడం ఆశ్చర్యం గొల్పుతున్నది.

డాంగేమీద యిప్పుడీ ప్రచారంచేస్తున్నారే, యిది యిప్పుడే తెలుసుకున్నారా? వారికి యింతకుముందు తెలియదంటారా? అందవ్ బ్యాంకు ఖాతా లోకానికి వెల్లడికాకుండే, యివన్నీ బయటకు రావుకదా? మరికే ధనప్రవాహంతో అందరిళ్ళకు పూడిగం

కేస్తున్న పార్టీ ప్రభావాన్ని కప్పిపుచ్చడానికి, యీ కథలన్నీ అల్లరుంటారేగాని మరేమీ కాదు.

డాంగేపై ఆరోపణలు ఆ పార్టీకి సంబంధించిన విషయం. కాని డాంగేపేరుతో సాగుతున్న అందవ్ బ్యాంకు లావాదేవీ, భారతదేశానికి సంబంధించిన విషయం, భారతదేశంమీద కమ్యూనిష్టు రాజ్యాలు చేస్తున్న కుట్రలలోని అంతర్భాగం. దీని వివరాలు, నిజానిజాలు విచారణ జరిపించి, ప్రజలముందుంచడం భారతప్రభుత్వ విధ్యుక్త ధర్మం. రహస్యం బయటపోవటానికి పోరుండా డాంగేవుదంతాన్ని వెల్లడిచేయడం అవసరం.

———

## క్షామనివారణ కార్యక్రమం

(5వ పేజీతరువాయి)

తమకు గౌరవకరమైన విషయమనిచెప్తూ, ఈ 7, 8 ఏండ్లుగా యెటువంటిపరిస్థితైనా రాష్ట్రప్రభుత్వమే యెదుర్కొంటున్నదని, యిప్పుడు కేంద్రసహాయాన్ని ఆర్థించకతప్పదం కేదంటూ, కలవరంచెందకుండా పరిస్థితిని ధైర్యంగా యెదుర్కోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నెల్లూరుజిల్లాలో వివిధ క్షామనివారణ కార్యక్రమాలక్రింద మొత్తం రు. 11 లక్షలు మంజూరుచేస్తున్నట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. మైనర్ ఇరిగేషన్ కనులకు రు. 3 లక్షల 75 వేలు, బావులను పూడికతీయించడానికి ఒక లక్షరూపాయలు, బావులకు రు. 1,12,500 లు; తక్కావీ బుణాలకు రు. 2 లక్షలు; రోడ్డు కనులకు రు. 3 లక్షలు అదనంగా ఆర్థికమంత్రి మంజూరుచేశారు. ఇవిగాక తక్కావీరుణాలక్రింద 1960–61 కి నెల్లూరుజిల్లా కేటాయింపులో మిగిలివున్న రు. 3 లక్షల 40 వేలను త్వరగా రైతులకు పంపకంచేయాలని జిల్లాకలెక్టరును; యీ ఏడాదిలో రహదార్ల నిర్మాణంక్రింద ఖర్చుగాక నిల్వ కేలిన రు. 6 లక్షల 66 వేలను, ప్రత్యేకగ్రాంటుక్రింద యివ్వబడిన రు. 3 లక్షలను త్వరగా ఖర్చుపెట్టమని హైవేస్ డివిజినల్ ఇంజనీర్కు ఆర్థికమంత్రి ఆదేశించారు. అదనంగా 50 చొ॥ ధాన్యపు డిపోలను కాంక్షించేశారు.

తక్కావీ వగైరా త్రభుత్వ బుణాలను యీ ఏడాదికి త్రభుత్వానికి చెల్లించనవసరం లేదనీ, జిల్లాలోని మెట్టప్రాంతాల అదవుళ్ళలో, కంచెలలో ఎవరైనా నిరాటంకంగా పర్మిట్లులేకుండా కట్టెలను మేపులో వచ్చుననీ, కట్టెలాసం లెచ్చులోవచ్చునని మంత్రిగారు ప్రకటించారు.

ఈ సమావేశానికిముందు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆవం పంతివరెడ్డి రహదారి బంగళాలో మంత్రినిదర్శించి, జిల్లా క్షామపరిస్థితులపై ఒక వినతిపత్రం సమర్పించాడు. జిల్లాలో క్షామనివారణ పనులకార్యకర్తలకు 20 లక్షలు మంజూరుచేయాలని, యీ కార్యక్రమాలను జిల్లాపరిషత్తు, పంచాయతీసమితుల చేత అమలుజరిపించాలని, మెట్టప్రాంతంలో త్రతి మూడుకేల బజారుకు ఒక చావడిపోగ; ధర్మాలు చత్రాలు అన్నక్షేత్రం స్థాపించాలని; చెట్లాకూడా కొన్ని చోటులో రాణాలు తెరవాలనికోరాను.

త్రియుతుల మహాసంది, వెంకటస్వామి రెడ్డి, కోవూరుపభ్యుడు కోడూరు శ్రీనివాసులు రెడ్డిగారలగూడా మంత్రి పత్యేకంగా సమావేశమయ్యారు.

మంత్రిగారు మధ్యాహ్నం రాజపాళెంలో భోజనంచేసి, ఒంగోలుమీదుగా వెళ్ళిపోయారు.

——— —మా. వి.

## నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో

O. S. 27 of 57. E. P. 124 of 59.

The Andhra Bank Ltd.,

—Plaintiff.

Sumathi Mica Mine Company Represented by its Sole Proprietor యల్లా సుందరరామిరెడ్డి —పక్షితవాది.

ఎం॥ నెంబరు డిక్రీకాకీయిం॥ నెంబరు పక్షితవాది తాలూకు యీ క్రింది షెడ్యూళ్లలో దాఖలా స్థిరాస్తిని వైకోర్టువారి దొమట 20–9–60 వేదిన బహిరంగంగా రు॥ 11 Koll లగాయతు యూలము చేయబడును.

— షెడ్యూలు —

(1) నెల్లూరు ని. డి. యిలాకా కూడూరు సబ్ రి. లో చేరిన కూడూరు టవున్ యల్లా వారివీధిలో పక్షితవాదికి పూర్వ అనుభవము Koll కు 51 రు యింటికి పూర్వదుం:– [తూ] రాజవీధి [ద] యీ ప్రతివాది కొ॥ కు 52 రు యిల్లు – భాగిస్థళం [ప–ఉ] యిడిముక్కల పిచ్చమ్మ. యీవాస్తుదులలోని 45 అంకణములలో భాగిస్థళమున్నూ, 20 అంకణములలో కట్టుబడి Koll మిద్దెయిల్లున్నూ, 10 అంకణములలో పైమిద్దె యిల్లున్నూ, యీ యింటికి సంబంధించిన తలుపులు, ద్వారబంధవములు, కిటికీలు, అరమరలు, పైకప్పుసామానులు, అడుగుస్థళమున్నూ, బహిరంగ గోడలున్నూ, యీ యింటికి అమర్చిన యావత్తు యెలక్ట్రిఫికేషన్సున్నూ, బాబాతి పృక్కములన్నూ, యీ యింటికి సంబంధించిన మామూలు యిజిమెంటు హక్కులన్నూ. పర్యాయపాట రూ. 10,000/- లు.

(2) డిటో గ్రామంలో యల్లావారివీధిలో కొ 52 రు Koll యిల్లు – భాగిస్థళము పశ్చిమ వాస్తుదులు:– [తూ] రాజవీధి [ద] కొల్లా శ్యాంగారం మొదలియార్ [ప] యీ ప్రతివాది కొ॥ కు నెం. 51 రు యిల్లు – భాగిస్థళము [ఉ] యిడిముక్కల పిచ్చమ్మ. యీవాస్తుదులలోని భాగిస్థళము పశ్చిమాన 60 అంకణములలోన్నూ, యిందులో 20 అంకణములలో కట్టుబడి Koll మిద్దెయిల్లున్నూ, 10 అంకణములలో కట్టుబడి Koll పైమిద్దె, యీయింటికి సంబంధించిన తలుపులు, ద్వారబంధవములు, కిటికీలు, అరమరలు, అడుగుస్థళం, పైకప్పుసామానులన్నూ యీ యింటికి అమర్చిన యావత్తు యెలక్ట్రిఫికేషన్సున్నూ, బాబాతి పృక్కములన్నూ యీజిమెంటు హక్కులన్నూ. పర్యాయపాట రూ. 10,000/- లు.

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాది ఆద్యవేటు - నెల్లూరు.

## గూడూరు డీ॥ ముం॥ కోర్టులో

S. C. 53 of 59. E. P. 35 of 60.

కడప మునస్వామి —వాది–(D. H. R) అవుల చుంనయ్యవగైరా—ప్రతివా.–(J Ds)

యీ క్రింది షెడ్యూలు దాఖలాఆస్తిని పై నెంబరు డిక్రీబాకీ నిమిత్తం 12–9–60 వేదిన బహిరంగంగా 10–30 Kollనుండి పొ॥ 5 Kollవరకు పైకోర్టువారియెదుట యూలము చేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరుజిల్లా, వెంకటగిరి యిలాకా, కొల్లపాళెంలో చేరిన డొర్ నం. 22 రు Kల 12 అంకణములు భాగిస్థళం, వీటి అంకణములలోని వెంకటేశ్వర్లు:– [తూ] యూనియన్ దారి [దక్షి] అవుల మునస్వామియింటిగోడ [ద] కాలవ [ప] పండు దారి. మూలు రూ. 350/- లకు వెంకటగిరి కో–ఆపరేటివ్ అగ్రికల్చర్ బ్యాంకు అనుమానమునకు లోబడి పర్యాయపాట రూ. 1000/- లు.

—యం. దశరథరామి - వాదిఅద్యవేటు

# ★ హైదరాబాదులేఖ ★

(నిండబి పేజీ కొరవ)

కులాల (అల్లూరి, బ్రహ్మానంద రెడ్డిగార్లు ఎంతో తుడిచివేసా) ప్రాతిపదిక పై జరిగిన ఈ ప్రచారంలో, వాటి ఆధారంగా, ఉద్యోగాల ప్రమోషన్లు పొందినవారు, కులాలవారీగా తమ "కార్యక్రమాలు" అమలు నిర్వర్తించడంలో అశ్రద్ధ చేయరుగదా!

ప్రస్తుతపరిస్థితి తమ బలాబలాలను తేల్చుకోవడానికి యీ మంత్రి పాయకులకు దైవికంగా లభించిన అవకాశంగా తోస్తున్నది. రెండుపర్యాయాలు కేంద్రం ప్రమాణికరణ పథకాలను స్థాపించారు. ఒకరు తదితోట్లు సభాయం చేయమని కేంద్రాన్ని కోరాలని తీర్మానిస్తే మరొకరు 20 కోట్లు కావాలని తీర్మానించారు. ఏకెప్పుడు అడుగుతారా, ఎప్పుడు ఎంత ఇస్తారా అని కేంద్రప్రభుత్వం నిరీక్షిస్తున్నట్లుగా వీరిద్దరూ నిరీక్షిస్తున్నది.

జిల్లాలలో ముఖ్యమంత్రితోపాటు యితర మంత్రులందరి పర్యటన కార్యక్రమాలలోనూ ప్రమాణికరణ పరిశీలనకు సభాయం చేయడానికిగాను జిల్లాలోని కాంగ్రెసు కార్యకర్తలను కాసనసభ్యులను తూడగట్టుకొని, ప్రత్యేక కాంగ్రెసులోను, కాపనసభా కాంగ్రెసు పార్టీలోను చివరిపారిగా జరగబోయే పోటీలో తమ బలాధిక్యతను పదిలపరచుకోవటంకేవని వీరి చర్యలు, మనులు స్పష్టపరుస్తున్నాయి.

★

ఎన్నికొక్కలు యెన్నిపార్లుపేసినా అధికారపక్షం అని పిలవబడుతున్నవారికి సంస్థలోను, పార్టీలోను మెజారిటీవుందని తేలడం లేదు. ఆఖరున జరిగినకొద్ది తమకు విజయావకాశాలు హెచ్చుతున్నాయని వీరి విశ్వాసం. కాని వీరిఆశలంతా ఒక్కవిషయంపై ఆధారపడివున్నట్లు కనపడుతున్నది. ఏ పరిస్థితిలోనైనా పంటీవయ్య ముఖ్యమంత్రిపదవినుంచి వైదొలగడానికి కాంగ్రెసు హైకమాండు అంగీకరించవదని, హామీయదని, మొదటి హరిజన ముఖ్యమంత్రిఅని పేరుపొందిన పంటీవయ్యగారిని పార్టీఅధ్యక్షత్వంనుంచి తొలగించడానికి కాపనసభ్యులలోనూడా చాలామంది ఒప్పుకోరని వీరివిశ్వాసం. ఈ ఒక్క ఆధారాన్ని పట్టుకొని అల్లూరి వర్గంవారు తమ కార్యవిధానాన్ని నిశ్చయించుకొని వ్యవహరిస్తున్నారు. అందుకనే అల్లూరి యెప్పుడూ ముఖ్యమంత్రిని అంటిపెట్టుకొని వుంటున్నారు. పంటీవయ్యగారు నిజంగా వారుచెప్పినట్లు యేవర్గానికీ చెందక దూరంగానేవున్నట్లయితే, ఈ అధికారపక్షం అధికారం, పలుకుబడి కొమ్ములు బంగళాలా కూలిపోవచ్చును. అయితే ఇక్కడ గమనించవలసిన ముఖ్యాంశమైన అంశంఒకటి వుంది. చాలామంది అమాయకులు, పంటీవయ్యగారు అల్లూరి ఇరకపిడికిలిలో పడ్డారో పోయారనీ; ఆయన్ను రక్షించాలిఅని భావిస్తున్నారు. కాని పరిస్థితులను సూక్ష్మంగానూ, కూలంకషంగానూ పరిశీలించినవారికి, పంటీవయ్యగారు బుద్ధిపూర్వకంగానే అల్లూరిని అంటిపెట్టుకొనివున్నారని తెలుస్తుంది. అల్లూరి స్థానంలో ఏ బ్రహ్మానంద రెడ్డిగారినో వుంచడంకంటే మంచిలో చెడులో చివరిదాకా అల్లూరితోనే దోమకు వుండటమూ అని తన మంది తెలుసుకోగల పంటీవయ్యగారు నిశ్చయించుకోవడంలో ఆశ్చర్యం లేదుకదా?

కాంగ్రెసు అధికారయుతంగా పంటీవయ్యగారిని కేంద్రమంత్రివర్గంలో చేర్చుకొన్నట్లయితే, ఆంధ్ర పదేశంలో స్థిరమైన కాంగ్రెసు ప్రభుత్వం యేర్పరచడానికి దోహదంచేసినవారవుతారు. అప్పుడు అల్లూరి, బ్రహ్మానంద రెడ్డిగారు తమతమ బలాలను తరీక్షించుకొని, విజయం పొందినవారు ముఖ్యమంత్రి కావచ్చును. అలాటిమంత్రివర్గం పంటీవరెడ్డి మంత్రివర్గం వలె స్థిరంగా, కటిష్టంగావుండగల అవకాశాలువున్నాయి. అయితే ఆంధ్రపదేశలో స్థిరమైనప్రభుత్వం వుండడం కేంద్రంలో ఎందరికి వాంఛనీయం?

★

సర్వోత్తమరెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుకు వ్యతిరేకంగా రాజీనామా ఇచ్చివట్లయితే కోఆప్షనుచేసుకున్న 48 పథ్యుల ఓటింగులో పాల్గొనడానికి విల్లేదు. వారు లేకుండా ప్రత్యేక కాంగ్రెసు సంఘం 305 పథ్యులలో 133 మాత్రమే అధికారపక్షానికి అనుకూలంగా వున్నారు. పై 48లో దాదాపు అందరూ వీరికి అనుకూలమైనవారే. వీరి సహాయంతో సర్వోత్తమరెడ్డిగారిపై రాజకీయ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఎమర్జెన్సీవాలని అధికారపక్షం సంకల్పం. దీనికి యూనిటీ ఫ్రంట్ వారు ఎలా అధ్యంతరం చూపుతారో చూడాలి. ఈ కారణంచేతనే వారు సర్వోత్తమరెడ్డిగారిని ఆదిలో నిగ్గయించుకున్నట్లుగా రాజీనామా చేయవద్దని సలహా ఇచ్చారు, వ్యక్తిగతంగా సర్వోత్తమరెడ్డిగారికి రాజీనామా పెట్టాలనేవుంది.

మొత్తంమీద మనకాంగ్రెసురాజకీయాలు రసవత్తరంగా పరిణమించాయి. ఇందులో అధికారపక్షంవారు బ్రహ్మానంద రెడ్డి, పి. వి. జి. రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీగార్లను మంత్రివర్గం నుంచి తొలగించగలుగుతారో లేక ఫ్రంట్ వారు అల్లూరి, పిడతల, యస్. బి. పి. పట్టాభిరామారావుగార్లను పెళ్లగొట్టించగలుగుతారో చూడవలసివుంది.

—— (5-9-60)

## హైకమాండు బాధ్యత

(మొదటి పేజీ కొరవ)

ఫ్రంటును — బలపరచుటకు వాస్తానంలేదని, ఫ్రంటు హైదరాబాదులో పరూపేక్షపై భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుకొంటుందని, అనసీతి, అక్రమపక్షపాతంవల్ల పరిపాలనలో ప్రతిస్తంభన ఏర్పడిందని చెబితున్నారు. మునిగిలేని మహానాయకుడుగా యిలా ప్రకటించి, శ్రీ రాజా కడపక్ తాను వర్గాతీతుణ్ణంటాడు. ఎవరినిమోసంచేయటానికో! రాజాగారి యీ ఒక్కప్రకటనచాలు— మూడు తనులకు మంత్రులు రాష్ట్రంలో ఏవిధంగా సంచరిస్తుండేది తెలుసుకోవటానికి.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారుకూడా పర్యటించారు, తనకు కావలసినవారిని బలపరించారు కాని, పిటీలంటే వాదుచేసిన ప్రమాణికరణ సహాయచర్యలే ప్రాధాన్యం పహించాయి. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శిగా వీరిలో, వీరి వుపన్యాసాలలో ముఖ్యాంశం ఎంతవచ్చిగా విల్లడైతుందోగో, యిప్పటు మంత్రిగా వర్గ తత్వంవున్న అదికవదవిధంగా పానలేకపోయారు.

ఈవిధంగా మంత్రివర్గం కీచులాటలు, రాష్ట్రాన్ని రోజురోజూ చీకట్లోనున్నది. దీనివల్ల ప్రభుత్వానుకూల విలువ, గౌరవం లేకుండా పోతున్నది. ఈపరిస్థితి యిక వీమాత్రం కొనసాగినా, రాష్ట్రం అధోగతిపాలౌతుంది.

※

ఈ సమయంలో కాంగ్రెసు హైకమాండు మీద ఎక్కువ బాధ్యతున్నది. అలాంటివారి కాని, కాకపోతే పంటీవయ్య మంత్రివర్గాన్నే కొనసాగించవలిస్తే, ఆకనిటి పూర్తిస్వేచ్ఛనిస్తూ, రాగల వరిణామాల పూర్తికాగ్యతను అతనికే అప్పగించి, కనీసం మంత్రివర్గంలో చీలికలులేకుండా చూడవచ్చుగదా; లేకపోతే, ముఖ్యమంత్రిగా మంత్రులుగా వుండతగిన వ్యక్తులను తామే నిర్ణయించి, వారికే ఎన్ని కోవలసిందిగా కాంగ్రెసు కాపనపథ పార్టీని కాసించవచ్చుగదా — వీటి రెంటిలో ఏదో ఒక నిర్ణయాన్ని హైకమాండు చేయవలసివున్నది. ఇంతకంటే యీ క్లిష్ట పరిస్థితిపరిష్కారానికి మార్గాంతరం కనుపించడంలేదు. వీటి రెంటిలో — పంటీవయ్యకు స్వేచ్ఛనిస్తే ఆయన మంత్రివర్గంలో చీలికలులేకుండా పోవచ్చుగాని, రాష్ట్రంలో యీ పోరాటాలు పరిసమాపోవు: అది వ్యక్తిగతంగా పోయేట్లుంటే పంటీవయ్య మంత్రివర్గం భవిష్యత్తూ పంటీవయ్యకే పదలవచ్చుగాని, అందులో రాష్ట్రభవిష్యత్తు, కాంగ్రెసు భవిష్యత్తుకూడా యిమిడివుంటుంది. అందుపల్ల పనుర్థులు, అనుభవజ్ఞులు, నీతి నిజాయితీగలవారిని వివిధ వర్గాలనుండి ఏరి, కలసైనా ముఖ్యమంత్రిని మార్చి, మంత్రివర్గం నిర్మాణం చేయిస్తే, అది అన్ని విధాల ప్రయోజనకరంగా, పయోజనీయంగా వుంటుంది. హైకమాండు యీ విషయంలో తమకు ఏమార్గం అనుపరణీయమైనదనితోస్తే, దానిని అనులు జరుపుటలో కాలహరణం కేకుండా, చర్యదీనుకోవడం అవసరం.

——

## ★★ పల్లెలు ★★

(8వ పేజీకొరవ)

విస్తరణాధికారి శ్రీ జి. వెంకటశేషయ్య, అంబరుచరఖా శిక్షణోద్యోగి శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు పుపన్యసించిరి. ముస్లిం పహీరులు కూడా గోపనం అవలంబించి అందరితో బాటు అంబర్ చరఖా శిక్షణపొందడం విశేషం. —పి. వి.

## వరుణదేవుని ఆరాధన

కావలి తాలూకా ఆదిమూర్తిపురంలో వర్షంలేక, త్రాగుటకు నీరులేక, పెట్టినపైర్లు ఎండిపోతుండగా, శ్రీ కేసులపాటి సుబ్బరాయుడుగారు రైతులందరినీ కలిసి గత 26 తేది వరుణదేవుని ఆరాధించగా, దాని ఫలితమేనన్నట్లు 29 తేది యీ గ్రామ గుడిబట్టులోకల ఒకగంటసేపు కుంభవర్షం — పిడుక్కులు — కురిసి, చాలులు పంటలపొరి, చెరువుకు నీరుపుపచ్చి, పైర్లకు పశువులకు గ్రామస్థులకు కళ ఏర్పడింది. 31 తేది కూడా కొద్దిగా వర్షంకురిసింది. చిత్తశుద్ధితో దేవుని ఆరాధిస్తే అది ఎన్ని దూ వృథాపోవనేది మళ్ళీమం విషయంలో రుజువైనది.

—గ్రామస్థుడు.

## ఇందుకూరుపేటలో గూడా....

వర్షంలేక పేలాదిపంట బాధపడుతుండగా, గ్రామాభ్యుదయపంఘం అధ్యక్షుడు పోతు రాజులస్వామిగారికి పవూప్రథుత హుంకాభిషేకము జరిపించగా, వర్షం పెంటనే ప్రారంభమై, అందరికీ పంటిపుయోగాన్ని కల్గించింది. —ఎ. వి.

## తవ్వాజీకంట్రిగ సమావేశం

వెంకటగిరి తాలూకా మేరూరుయొందర్ల ఉపాధ్యాయుల పమావేశం గత 30 తేది, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వెంకట రాజుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. వల్లికార్జునం చర్చను ప్రారంభించారు. వెంకటగిరి డి. డి. పి. శ్రీ యస్. రామణయ్యగారు, యస్ ఇ.ఓ. శ్రీ రామారావు, సూళూరుపేట డిప్యూటీ యస్టరు శ్రీ వి. వెంకయ్య, శ్రీ వెంకయ్య ప్రభృతులు పుపన్యసించారు. కరిబల్లపోలు హెడ్మాస్టరు శ్రీ యం. రమణయ్య, ఆరుమానుపాడు హెడ్మాస్టరు శ్రీ టి. పామిరాము గారలు కవ్య, వ్యాపకంగా పుపాధ్యాయుల స్థితిగతులను వివరించారు. పాయంకాలం టీ, రాత్రి వివిధగాత్రాల కాలాక్షేపంతో సభ్యుల వినోదాలతో ఆటలు, పాటలు ప్రదర్శనలు జరిగినవి.

ఈ పమావేశ విజయానికి కంటాయతీ అధ్యక్షుడు శ్రీ లాడారి రాఘవయ్య, మరి పలు శ్రీ టి. వెంకయ్యగారలిచ్చిన పహకారం పశంసనీయమైనది. వారికి మా ధన్యవాదములు.

—టి. వీరాస్వామయ్య.

## బిట్రగుంట వార్త

చేబనుణంగా తీసుకున్నదానిని లంచంగా చిత్రించి పంగు సెక్రెటరీ శ్రీ వెంకటేశ్వర్లును సి. ఐ. డీ. లకు పట్టించడం, పమ్మె విపలం చేశారని తమఅక్కసు వెళ్ళబోసుకోవడానికి కమ్యూనిస్టులకన్నివ మార్గాలని, అది పోలీస్ గ్రహించలేకపోయిందని ఒకరుగ్రాస్తున్నారు.

అప్పుడు గ్రహించలేకపోయినా, నిజాన్ని నిలకడమీద యిప్పుడైనా తెలుసుకోవచ్చు గదా!

## వెంకటగిరి గ్రంథాలయం

పంచాయతీ గ్రంథాలయంలో పర్యవేక్షణం పమూలుచేయడం ఆశ్చర్యమంటూ గ్రంథాలయ అభివృద్ధిపంఘంవారు. పంచాయతీఅధ్యక్షుడు దీనిని గమనించవలెను.

## సర్వేపల్లి అసోసియేషన్

బాపూజీ అతిలిటిక్ అసోసియేషన్ శ్రీ యస్. రామణయ్యగారు అధ్యక్షులుగా, కె. సుబ్రహ్మణ్యంగారు పుపాధ్యక్షులుగా, యస్. కృష్ణమూర్తి, పర్వేపల్లి సుబ్బారావుగారలు కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి.

—పి. వి.

——

## వార్తలు-వ్యాఖ్యలు

(2వ పేజీ కొరవ)

పశువులు కరివాపంలో కొట్టుకపోయి దుర్మరణం పొందారు. ఈ వరదల భీభత్సానికి పంజాబ్ జిల్లాలోని హిస్సార్ జిల్లా నుకొంది. రొట్టక్ పట్టణం పరిస్థితి మరీ భయంకరంగా తయారై, యిప్పుడిప్పుడు పరిమాదాన్నుంచి బయటపడుతున్నది. వీరికి ప్రజలు, ప్రభుత్వం అన్నివిధాల పహాయపడడం అవసరంగదా!

## నానావతికేసు

ప్రేమ అనూహ్యమైనది. హత్యకేసులో ఆరోపణపై కమాండర్ నానావతికి జన్మ ఖైదు విధింపబడిన బొంబాయి సెషన్సు కోర్టు తీర్పును బొంబాయి గవర్నర్ రద్దుచేశారు. గవర్నర్‌కు అట్టి అధికారంలేదని బొంబాయి హైకోర్టు తీర్పునిచ్చింది. దానిమీద నానావతి సుప్రీంకోర్టుకు అప్పీలుచేశారు. ఆ అప్పీలు విచారణజరిగి, సుప్రీంకోర్టుచేత త్రోసిపుచ్చబడింది. గవర్నర్‌కు శిక్షనిలిపే అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పులో చెప్పింది.

ఇప్పుడు హైకోర్టు వారంటు అమలు జరుగుతుంది. నానావతి యిక ప్రాణభిక్ష అనుభవించక తప్పదు.

——

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.